R-g. No. 1118. విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS SATURDAY. 6-5-1944 No 31

"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులు చెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్ బజార్, మదరాసు.

కొహిమా చుట్టూ గస్తీచర్యలు

బర్మాపై మిత్రవిమానదాడులు

పెనుదాడియేగాని దేశాక్రమణగాదు

లండను, (బపాద్వారా) ఆలనుమూరు మోకుగారు యిట్లు వ్రాస్తున్నారు: ఒక బ్రిటిషు, ఒక అమెరికను సైనికోద్యోగులు విహారంలో బర్మారంగంనుండి వచ్చిన వారితో ప్రసంగించగా వారిట్లు తెలిపిరి: "జపానుసేనల దాడి పెద్ద దాడిగ దేశాక్రమణ యత్నంగా నెంచరాదు. 40 మైళ్లు ఇండియాలోకి వచ్చేరుకాని ఆక్రమణకు తగినసేన లేలేదు. స్టిలువెలు సేనలకు మనం సప్లయిలు సంపకుండా చేయాలని, బర్మాలోనికి మనసేన దాడివెడలకుండా నిరోధించాలని, ఇండియాగడ్డపైనే యుద్ధంసాగిస్తున్నామని గొప్పలు చెప్పుకుందుకు యీ దాడి జపానువారు చేసియుందురు. కాని స్టిలువెలు వింగేటు సేనలకు సప్లయిలు అందుతూనే వున్నాయి. వారు పురోగమించుచునే వున్నారు. జపాను సైనికులలో యిపుడు లేత మొగాలు అగుపడుచున్నవి. కాని చచ్చేదాకా పోరేపట్టుదలగల ప్రాతయోధులుకూడ యింకా వత్తుసేవున్నారు. అకస్మాత్తుగ ఎదిరించినపుడే జపాను సైనికులు వీడిపోతారు. అయిదే అపుడైన ఆత్మహత్య చేసుకుంటారు.

బర్మా తిరిగి ఆక్రమించాలని కోందరును, బర్మాలోడు యిక నిరుపయోగం కనుక చీనాకు సముద్రమార్గానే సప్లయిలు అందచేయాలని మరికొందరును రెండువిధాలుగా యోచనలున్నవని, భావిస్థితిని గూర్చి వారు పేలిపిరి.

వార్తానిరోధం

వార్తలను తణికీచేసి పంపుటగూర్చిన వివాదం రెండు అధికారాలుండుటచే వచ్చిందనియు, స్టిలువెలుగారు తమ వార్తలను తామే తణికీచేసి వదిలేస్తున్నారనియు, అవి మరల ఇండియాసేనాని కేంద్ర కార్యాలయం తణికీకొరకు ఆలస్యమగుచున్నవనియు చెప్పిరి. మూరాన్ని బట్టియు, రాజకీయచిక్కులకేకం ఉండుట బట్టియు యీగతి వచ్చిందనిరి.

సిలోను, మే 4:

మవుంటుబేటను ప్రభువుగారి ప్రకటన (గురువారం) యిట్లు గలదు:— రాయలు బాంబరు విమానాలు హింయూమహాపరువు ద్రవ్యపైగ్రస్తీ తిరుగుచు 2 తేదీ పగలు పకోట్రాకు పైబుతి దిక్కున జపాను జలాంతర్గామిని కనిపెట్టి ఒక జెప్తు చార్జి వేసి దాన్ని నాశనం చేసినవి.

అవిమానాలే రాత్రి మింతామిటానూ రోడుపై పోతున్న మోటారులపై కలేవ పద్ద బాంబులు వేసినవి. మరునాడు అమెరికా విమానాలు మూడ కలసి పోయి కాయింగ్, కలేవేలపై బాంబులు వేసినవి చాల మంటలు లేచినవి.

రాయలు విమానాలు, ఇండియను విమానాలు ఎయిరు ఫోర్సు 2,3 తేదీలందు పగలే పోయి అరకాను మయు, కలడాను, వాయవ్య బర్మాలపై దాడులుచేసి, మోటార్లు రైళ్లిభవనాలను నాశనంచేసినవి. మెహిసు, మాండలే, భామోలపైన గూడ దాడిచేసినవి. విమానాలన్ని తిరిగివచ్చినవి.

అరఖానులో ఒకొండ వశమగుట

అరఖాను రంగంలో మాంగడా - బుతిడాంగు రోడుప్రక్క నొక ఎత్తైన స్థలము వశపరచు కోవాలని జపానీయులు పట్టుదలతో పోరుచుండిరి. అది యిపుడు మనకు పూర్తిగ వశమయింది. బుతిడాంగు వద్ద మన స్థానాలలోనికి చొచ్చుకొని వచ్చిన జపానుసేనలు టాంకులతో సహా జరిగిన తిరుగుదాడివలన తరిమివేయబడిరి.

కొహిమాలో మార్పులు

కొహిమా ఉత్తరాన దక్షిణాన గస్తీ చర్యలు జరుగుచున్నవి. 3 వ తేదీ శత్రు దాడులు తరిమివేయబడినవి.

ఇంఫాలు మయివానం చుట్టు చెప్పదగ్గ మార్పులేదు.

ఉత్తరబర్మాలో చీనాసేనలు మాపిను వద్ద జపాను తిరుగుదాడిని జయప్రదంగా నిరోధించి శత్రువుకు చాలనష్టం కలిగించినవి. మాపిను మొగానునకు తూర్పుగా నుంది.

టియంగుజూపు దక్షిణాన వారింగుకొంగు వద్ద ఆకస్మాత్తుగ వచ్చిన జపాను దళము తరిమివేయబడెను. జపాను మోటారు ఒకటి మనబలలో చిక్కుకుంది.

సప్లయి విమానాల ప్రతిభ

లండను, మే 4:

బర్మా యుద్ధరంగమునందు సైనికులను, వారికి సరకులను మోసుకపోయి సప్లయి

(4-వ పేజీ చూడుడు)

ఫోర్డ్ మోటార్ కంపెనీలో సమ్మె

విండ్సర్, మే 5:

ఓంటారియో నగరంలోని ఫోర్డు మోటారు కంపెనీ పనివారల సమ్మెకట్టు సందర్భంలో యజమానులు రాయల్ మిలిటరీ అశ్వికదళాలను పంపవలసిందని కెనడా ప్రభుత్వాన్ని కోరినారు. కంపెనీ పైఉద్యోగులు కార్ఖానాలలోకి రాదలచినందున, సంరక్షణార్థం మిలిటరీ సహాయాన్ని కోరుచుమైనది.

గాంధిజీ ఆరోగ్యస్థితిలో మార్పులేదు

భారతదేశంలోని బ్రిటిష్‌వారుసైతం గాంధిజీ విడుదల కోరాలి

"డెయిలీ గెజెట్" పత్రిక హెచ్చరిక

కరాచీ, మే 4:

గాంధిజీ ఆరోగ్యపరిస్థితిగురించి బొంబాయి ప్రభుత్వం చేసిన ప్రకటనపై "డెయిలీగెజెట్" పత్రిక ఇలా విమర్శిస్తున్నది. "ప్రభుత్వప్రకటన ఆందోళన కలిగిస్తున్నమాట నిజం. భారతప్రజల భవిష్యత్తు నిర్ణయిస్తామని చెప్పుకునే కేంద్రప్రభుత్వంగాని, చచ్చిలో ప్రభుత్వంగాని ఈ పరిస్థితులలో మహాత్ముని విడుదలచేయకుండ ఎలావుండగలదో బోధపడడంలేదు. విడుదల చేయకపోయినట్లయితే పాలకుల రాజనీతిజ్ఞత, భావనాశక్తి అంతరించినవన్నమాటే. మహాత్ముడు మరణించడమే సంభవించినట్లయితే - అమంగళం ప్రతిమాత మవుగాక-బ్రిటిష్ ప్రభుత్వం వారు భారతదేశంలో తమకన్న ఒక్క మిత్రుణ్ని కోల్పోయినవారవుతాను! ఇట్టి విపత్తు ఏర్పడిన తర్వాత కూడా బ్రిటిషువారు భారతదేశాన్ని తమ అధీనంలో వుంచుకోవచ్చు. అట్టి భారతావని ఆత్మగౌరవమైన భారతదేశమని చెప్పక తప్పదు. అందుచేత భారతదేశంలో వున్న బ్రిటిషువారందరూ మానవశ్రేయస్సును కోరైనా మహాత్మాగాంధి సత్వర విడుదలను కోరడం అవసరం."

"గాంధిజీకి ప్రమాదంకలిగితే దేశానికి ఘోరవిపత్తు"

పండితమైత్రా హెచ్చరిక: వైస్రాయికి తంతివార్తలు

కరాచి, మే 4:

కేంద్ర శాసనసభలో జాతీయ పక్ష కార్యదర్శి పండిత ఎల్. కే. మైత్రగారు ప్రస్తుతం ఆరోగ్య పరిశీలన కేంద్రసంఘం వారి కార్యక్రమాన్ని అనుసరించి ఇక్కడ వున్నారు. గాంధిజీనిగురించి వీరు ఇలా తెలియజేస్తున్నారు:

"గాంధిజీని ప్రభుత్వం విడుదలచేసి తీరాలి. ఈ సమయంలో మహాత్ముడు మరణించినట్లయితే, భారతదేశానికి ఘోర విపత్తుగా పరిణమిస్తుంది. ఇక ఏ మాత్రం జాప్యం చేయకుండా గాంధిజీని విడుదల చేయడమే ప్రభుత్వ కర్తవ్యం."

బొంబాయి ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ హెచ్చరిక

బొంబాయి, మే 4:

బొంబయిరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఈ సాయంత్రం సమావేశమై ఈ క్రిందివిధంగా తీర్మానించింది:

"దేశక్షేమం నిమిత్తం, మహాత్మాగాంధిని ప్రభుత్వం తక్షణమే, బేషరతుగా విడుదల చేయాలి"

"విడుదలచేయడం క్షేమదాయకం"

కరాచీ భారత వ్యాపారస్థుల తంతి

కరాచీ, మే 4:

కరాచీలోని భారతీయ వ్యాపారస్థుల సంఘాధ్యక్షుడు వైస్రాయి ప్రయివేట్ సెక్రటరికి ఈక్రింది తంతివార్తను పంపించాడు: "మహాత్ముని ఆరోగ్యం అసంతృప్తికరంగాను, తీవ్ర ఆందోళనకరంగాను వున్నదని వార్తలు వస్తున్నవి. ఈపరిస్థితిలో ఆయనను తక్షణం విడుదలచేయడమే అందరికీ క్షేమదాయకం."

మహాత్ముని విడుదల చేయమని విజ్ఞప్తి

కలకత్తా, మే 4:

సర్. నృపేంద్రనాథ్ సర్కార్, సర్. పి. బి సింగ్‌రాయ్, సర్. బదరీదాస్ గోయెంకా, నళినీరంజన్ సర్కార్, ఘనశ్యామదాస్ బిర్లాగారలు వైస్రాయి ప్రైవేట్ సెక్రటరికి తంతివార్త పంపించారు. అందులో వీరు వైస్రాయిని కోరిన విషయాలు ఇవి: "గాంధిజీకి యిప్పటికీ అస్వస్థతగానే వున్నది కాబట్టి, యీ అస్వస్థత దేశమంతటా తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నది కాబట్టి, ప్రభుత్వం ఆయనను తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నాము."

ముస్లిముల హెచ్చరిక

ఢిల్లీ, మే 4:

గాంధిజీని తక్షణమే విడుదల చేయరలసిందని ఢిల్లీరాష్ట్ర జమయత్-ఉల్-ఉలేమా సంఘాధ్యక్షుడు మౌలానా అహమ్మద్ సయ్యద్ గారు వైస్రాయికి తంతివార్త ఇచ్చారు. అఖిలభారత జమయత్ కార్యవర్గ సభ్యుడు ముఫ్తికిఫాయతుల్లాగారు గాంధిజీని వెంటనే విడుదలచేయడం అవసరమని ఒక ప్రకటనచేశారు.

ఢిల్లీ కమ్యూనిస్టులు ఈ రోజు సమావేశమై గాంధిజి అస్వస్థతపట్ల తమ ఆందోళనం కనబరుస్తూ, తక్షణమే విడుదలచేయడం అవసరమని తీర్మానించారు. తీర్మానం వైస్రాయికి పంపబడింది.

బొంబాయి ప్రభుత్వ ప్రకటన-వివరాలు

బొంబాయి, మే 4:

మహాత్ముని ఆరోగ్యపరిస్థితిని గురించి బొంబాయి ప్రభుత్వం ఈక్రిందివిధంగా ప్రకటిస్తున్నది:

"గాంధిజీ ఆరోగ్యస్థితిలో ఎన్నదగిన మార్పేమీలేదు."

బుధవారంనాటిప్రకటన

బొంబయి ప్రభుత్వం బుధవారంనాడుచేసిన ప్రకటనలో వున్నవిషయం ఇది.

"గాంధిజీ రక్తక్షీణస్థితి మరికొంత చెడిపోయింది. ఇదివరకు తగ్గిపోయివున్న రక్తపుపోటు మరికొంత పడిపోయింది. మొత్తంమీద గాంధిజీ ఆరోగ్యస్థితి తిరిగి కొంత ఆందోళనకు కారణమవుతున్నది.

"చాలా నీరసంగా వున్నాడు"

డా॥ రాయి ప్రకటన

కరాచీ, మే 4:

కరాచీ మునిసిపల్ కార్పొరేషన్ వారు ఈ సాయంత్రం డా॥ బి. సి. రాయి గారికి సన్మానపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంలో డా॥ రాయిగారు గాంధిజీ ఆరోగ్యపరిస్థితిగురించి తాము ప్రత్యక్షంగా చూచివచ్చిన విషయాలను తెలియజేశారు.

మహాత్ముని ఆరోగ్యం ఏవిధంగా వున్నదో కొంచం చెప్పవలసిందని కరాచీ మేయర్ కోరగా, డా॥ రాయిగారు ఇలా చెప్పారు. "నేనుచేసినప్రకటన ప్రత్యక్షంగా చూచిన వాస్తవ పరిస్థితులపై ఆధారపడివున్నది. మహాత్ముడు చాలా నీరసంగా వున్నాడు. శారీరకంగానూ, మానసికంగానూ గాంధిజి మామూలుగా కష్టపడి పనిచేయగలిగిన స్థితిలో వుండేవాడు మలేరియా జ్వరం వచ్చినతర్వాత ఇదివరకు మాదిరిగా పనిచేయలేక పోతున్నాడు. ఐతే, ఆయన ఉత్సాహంగానూ, ఉల్లాసంగానూ వున్నాడనే చెప్పవచ్చు. గాంధిజీ చిరంజీవి అవుగాక అని భగవంతుణ్ని ప్రార్థిద్దాము."

(ఇతరవార్తలు 2 వ పేజీలో)

ఎమెరీమంత్రి నిరాకరణ

కాంగ్రెసు ప్రతినిధుల సమాలోచనలకు ఇండియామంత్రి అభ్యంతరము

లండను, మే 4:

ప్రస్తుతం కారాగారాలలో (డిటెన్యూలుగా) వున్న కాంగ్రెస్ ప్రతినిధులు, కారాగారాలలోలేని కాంగ్రెసువారు సమావేశం కావడానికి ఇండియా మంత్రి ఎమెరీ నిరాకరిస్తున్నట్లు కామన్సుసభలో తెలియజేశాడు. అస్సాం రాష్ట్ర మాజీ ప్రధాని, కాంగ్రెసు పార్లమెంటరీ పక్ష నాయకుడులయిన గోపినాథ్ బార్డొలాయ్ గారు భారతదేశం పైజరుగుతున్న జపాను దండయాత్రను గురించి చేసిన ప్రకటనను, కారాగారాలలోవున్నవారు కారాగారాలనుంచి విడుదలైన ఇతరకాంగ్రెస్ ప్రతినిధులు చేసిన ఇదే మాదిరి ప్రకటనలను ఎమెరీగారు చూశారా అని కామన్సుసభలో కార్మికసభ్యుడు సారెన్సన్ ప్రశ్నించాడు. భారతదేశంపై జరుగుతున్న దండయాత్రను భారతీయులు ఏకమై ప్రతిఘటించాలని విజ్ఞప్తులద్వారా కాంగ్రెస్ ప్రతినిధులు ప్రకటిస్తూ జపాను చర్యను ఖండిస్తున్నారుకదా, నిర్బంధంలో వున్న కాంగ్రెస్‌వారు, నిర్బంధంలో లేని కాంగ్రెస్‌వారు సమావేశంకావడానికి అనుమతిస్తారాఅని సారెన్సన్ ప్రశ్నించాడు

ఎమెరీ: నేను ఈప్రకటనలను చూశాను. జపాను దురాశేలపట్ల జరిగే ప్రతికూల ప్రకటనలను నేను హర్షించేమాట నిజం. కాని, సారెన్సన్‌గారికి ఒక విషయాన్ని తెలియజేస్తున్నాను. రెండు సంవత్సరాల క్రితం సైతం కాంగ్రెసు ప్రముఖులు ఇదే మాదిరి ప్రకటనలు చేస్తూవచ్చారు. ఐనప్పటికీ, 1942 ఆగస్టులో ఆ తీర్మానం చేయకుండా వుండలేకపోయారు. అంచేత ఈ పరిస్థితులలో, వీరుచేసిన సూచనను ఆమోదించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కోరలేకపోతున్నాను."

సారెన్సన్ : కాంగ్రెసు ఉద్యమంలో ఫేసిస్టు ప్రతికూలవైఖరి వున్నదనే విషయాన్ని ఎమెరీమంత్రి అంగీకరిస్తున్నారని మేము అభిప్రాయపడవచ్చునా?

ఎమెరీ : తప్పకుండా. ఐతే, ఎవరైతే ఫేసిస్టు ప్రతికూల వైఖరిని ప్రకటించారో వారివిషయంలో మాత్రమే ఇది వర్తిస్తుంది

సారెన్సన్ : బాహాటంగా తమ అభిప్రాయాలను ప్రకటించలేక పోతున్నవారికి ఆ విధంగా ప్రకటించడానికి అవకాశం కలుగజేయకూడదా?

ఎమెరీమంత్రి ఇందుకు సమాధానం ఇవ్వలేదు. (రాయిటర్)

శత్రు దండయాత్రా సన్నాహాలు

డాక్టర్ గోబెల్స్ కథనం

లండను, మే 5:

"దండయాత్రకు శత్రువు సన్నాహములన్నీ సంపూర్తికావచ్చినవని మాకు తెలుసును" అంటూ డాక్టర్ గోబెల్స్ 'జర్మన్ డాస్ రైష్' అనే జర్మన్ పత్రికలో ఒక వ్యాసం వ్రాశాడు. గోబెల్స్ ఆవ్యాసంలో ఇలా ప్రకటించాడు. "యూరప్ కోస్తాకు ప్రయాణం చేయడం చాల కష్టమైన పని. శత్రువుకు ఇష్టము తెలియడంలేదు కాని, ఆకస్మికంగా అనేకమైన చిక్కులనుశత్రువు ఎదుర్కోవలసి వుంటుంది.

"మాదగ్గ ఇంకా కొన్ని తురుపులు ఉన్నవి. ఉభయపక్షములకు గల అనుకూల పరిస్థితులను గురించి నిదానంగా సమాలోచన చేసినమీదట, జర్మనీ కేమో దెబ్బలేదని భరోసాతో వుండగలము అని తోస్తున్నది."

పైపింగ్-హాంకో రైల్వే పతనం సమీపించింది

చుంకింగు, మే 5:

ఇక పదిరోజులలో పైపింగ్ - హాంకో రైల్వే సంపూర్ణంగా జపానువశమవుతుందని విదేశీయ పరిశీలకులు అంటున్నారు. ఇప్పటికే ఈ రైలుమార్గములో గల 150 మైళ్లలో 70 మైళ్లవరకు రైల్వే శత్రువు అధీనమైనది. ఈ రైల్వేద్వారా ఉత్తర వైనాకు, మధ్య వైనాకు సన్నిహిత సంబంధం కల్పించుకోవలెనని శత్రువు సంకల్పం.

ఈ రైల్వే జపాను వశమైతే తూర్పు వైనాలోని మిత్రరాజ్య విమానాశ్రయాలను వేరుచేయడం సాధ్యంకావచ్చునని శత్రువు ఉద్దేశం.

'ముస్లింలీగు అధికార్లు ఖద్దరు ధరించవలెను'

కరాచీ, మే 5:

ముస్లింలీగు కేంద్రంలో, ఇతర శాఖలలోని కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఖద్దరు తప్పక ధరించవలెననని మౌల్వీ సుహ్రావర్దీ గారు మే 14 వ తేదీన కరాచీలో జరిగే సింధు ముస్లింలీగ్ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నారు.

టర్కీ అపాయస్థితిలోఉన్నది

విదేశాంగమంత్రి వివరణ

అంకారా, మే 5:

టర్కీ చాల అపాయకరమైన స్థితిలో వున్నదనీ, తన్నివారణార్థం దేశీయులు మెలకువ గల్గి, తక్షణగలవారై మెలగవలెననీ నేడు టర్కీ విదేశాంగమంత్రి మెమెన్సియోగ్లూ చేసిన ఒక ప్రసంగాన్ని రేడియోలో ప్రకటించారు.

మిత్రరాజ్యాలతో టర్కీకి గల సంబంధాన్ని టర్కీ కర్తవ్యాన్నీ మెమెన్సియోగ్లూ వివరించాడు:—

"బ్రిటన్, అమెరికాలతో టర్కీ వ్యాపార సంబంధాలు సంతృప్తికరంగా నడుస్తున్నవి. టర్కీకి అత్యావశ్యకమైన సరకులు తెప్పించుకోడానికి తగిన ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తున్నది.

"ఒకానొకనాడు ఆత్మసంరక్షణకొరకై టర్కీ కదనరంగంలో దుముకవలసివస్తే, దేశం ప్రమత్తమై వుండనివిధంగా కృషి జరగవలెను."

కార్పేథియన్ కొండలవద్ద తీవ్రసంఘర్షణలు

శత్రుస్థావరాలపై రష్యనుల విధ్వంసక చర్యలు

మాస్కో, మే 4:

కార్పేతియన్ పర్వతశ్రేణి పాదంవద్ద, ముఖ్యమైన కనుము మార్గాలలో తీవ్ర సంఘర్షణలు జరుగుతున్నవని 'రెడ్ స్టార్' తెలియజేస్తున్నది. ఇక్కడ, రుమేనియాలో జస్సీ సమీపంలో శత్రువు సాగించే ఎదురుదాడులు ఫలప్రదం కావడంలేదు. వేలకొలదిగా జర్మనులు, రుమేనియనులు సంఘర్షణలలో హతులై పోతున్నారు.

పోలండు సరిహద్దుప సమీపంలోని రుమేనియా రహదారి మార్గాలపై సోవియట్ విమానాలు విధ్వంసక కార్యాలు జరుపుతున్నవి. రష్యన్ వైమానికులు సోవియట్ విమానబలాధిక్యతను ప్రదర్శిస్తూ, అనేక శత్రువిమానాలను నాశనం చేస్తున్నవి.

'అక్షరాజ్య విమానయానసర్వీస్ నడువరాదు'

మిత్రరాజ్య సర్వీస్ కంపెనీల సభలో నిర్ణయం

లండన్, మే 5:

యుద్ధానంతరం విమానయానం సర్వీసులలో అక్షరాజ్యాలు పాల్గొనడం అసంభవం అని అంతర్జాతీయ (మిత్రరాజ్య) విమానయాన సర్వీస్ ప్రముఖుల సమావేశంలో తీర్మానమైనట్లే నని సభాధ్యక్షుడగు లార్డుగ్రిమ్ తోర్పే నేడు ప్రకటించెను ఈ తీర్మానమే ఆఖరుమాట కాకపోయినప్పటికీ అదే చివరకు భావం కావచ్చునని ఆయన తెలియజేసెను.

జర్మనీవారి లఫ్ తాంజా విమానయాన సర్వీస్ ఎక్కడా ఏవిధంగానూ వుండరాదని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయమైనదని గ్రిమ్ తోర్పే చెప్పెను. యుద్ధానంతరం సరఫరా, ప్రయాణికుల విమానాలను సర్వీసులు నడిపించే కంపెనీల హస్తగతం చేసేటందుకై మిత్రమండలి ఒక కమిటీని నియమించవలసిందని సభవారు సూచించారు.

సభలో పాల్గొన్న దేశాలు: బెల్జియం, చైనా, చెకోస్లావాకియా, డెన్మార్కు, ఫ్రాన్సు, బ్రిటన్, గ్రీసు, నార్వే, పోలండ్, అమెరికా, యుగోస్లావియా.

స్వీడెక్, స్విట్జర్లాండు దేశాల ప్రతినిధులు కూడా సభకు హాజరైనారు.

సైటినియస్

వాషింగ్టన్, మే 5:

అమెరికా ఉపవిదేశాంగ మంత్రి ఎడ్వర్డు స్టెటినియస్ బ్రిటను నుండి తిరిగి వచ్చాడు. బ్రిటిషు ప్రముఖులతో తన సంప్రదింపులు 'గొప్ప ఫలప్రదములైన' వని ఆయన తెలియజేశాడు.

మీరు కొనదలచుకున్న స్థలమిదే!
గ్రీన్ ప్యాలెస్
రేపు మే 7-వ తేదీ తెరవబడును
- స్త్రీపురుషులకు క్రొత్తఫ్యాషనులలో మంచి మంచి రకముల వస్త్రములు, సిల్కులు - ఇతర గుడ్డలు.
- చీరలలో ప్రత్యేక రకములు.
- పునీతమైన పెళ్లిబట్టలు.
- కాలాచారులను తృప్తిపరచు సర్వీసు.
అనుభవము గలవారిచే నిర్వహింపబడుచున్నది
లాల్ చంద్ కేవల్ రాం
16, 17, 18 రత్తన్‌బజార్, మద్రాసు.
"గ్రీన్ ప్యాలెస్" చూచుటకు రండి.

శాపరాను

లోగడ అనేకమంగల పట్టుపు, టర్నర్లు, మెకానిక్కులు కావలెను. వివరములకు: శ్రీ బజీరంగ్ జూట్ మిల్సు, లిమిటెడ్, గుంటూరు.

10-వ వారము

వెల్లింగ్టన్

ఫోన్ : 2394. మౌంట్‌రోడు

టమిల్‌నాడు టాకీస్‌వారి

చెంచులక్ష్మి

ప్రదర్శనాలు మా మూలే.

జాతకఫలములు

జననదేనీ జననరాం మరియుజనాని, ప్రశ్నుర బుంటియుంచు పదుమ్నుతో 2 అరదేశులమొత్తు ముద్రణుగాని పంపినచో జాతకనిమిత్తు ఆయు ద్యాగ్యములు, వరప్రసాదము, సంతానము, ఉద్యోగము మొదలగు 25 పంచములు ప్రాని రు 2/4/- అగు వి.పి.గా పంపబడును. 5 ప్రశ్నలకు (ఒక జాతకమునకు సంబంధించినవి)గాని ఒక సంవత్సర మూల పంచములకుగాని రు 1/4/- లు అగును. (తాయెత్తులు గూడ యీయబడును.)

ఆకెళ్ల వెంకటశాస్త్రి,

గోపాలపురం & పోస్టు (వయా) రణుబ, (ఎం. ఎస్. ఎం. రైల్వే) కృష్ణా. గోదావరిజిల్లా.

రు. 50 లు బహుమతి

కుష్టు, బొల్లి వగయిరా

ఎంతమంది వైద్యులవల్లగూడ కుదరని కుష్టు, బొల్లి వగయిరా వ్యాధులు, యీ ఔషధ చికిత్సతో తప్పక నయమగును. కావున దీనిని వాడి మీబాధను పోగొట్టుకొనుడు. పైపూతకు, లోపలికి సేవించుటకు మందు ఖరీదు రు 4/-బు. స్వస్థత తెలియని, పుండ్ల కష్టు. 60 మోతాదులు ఖరీదు రు 3/8/- జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

SANJIWANI AUSHADHALAYA,
No, 44, P.O, Warisaligunj, (GAYA).

ఉచితము

గాఢంగా నిద్ర పట్టుటకు

అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెస్టన్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మెలకువవరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి. ఇవి హాని చేయవు.

"వెస్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు పంపబడును. వెస్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు.
3 (2-69)

AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం.

టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకముతప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS.
18/1&19, Lower Chitpur Road,
CALCUTTA.

గ్రామోఫోన్ సూదులు.

గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ శుక్ల త్రయోదశి
1944 సం॥ మే 6 శనివారం
శ॥ త్ర ప 11-39 చిత్ర బా 3-29 కృష్ణ జ్ఞం ప 10-10 మొ 11-54.
శు॥ చతుర్దశి మే 7 ఆదివారం
ఆ॥ న ప 12-48 స్వాతి తె 5-0 కృష్ణ ఉ 9-26 మొ 11-8 వ.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ శుక్ల త్రయోదశి శనివారము

బ్రిటను — సామ్రాజ్యం

లండనునం ది పుడు జరుగుచున్న అధినివేశ ప్రధానుల సమావేశమున భారతదేశపు ప్రాతినిధ్యమును గురించి మేము ఇటీవలనే విమర్శించియుంటిమి. బ్రిటిషు మంత్రి ఎమెరీ గాని, బ్రిటిషు అధికారవర్గముచే నియమింపబడిన సర్ ఫెరోజు ఖాన్ నూన్, కాశ్మీర్ మహారాజాగార్లు గాని భారతదేశము తరఫున ప్రతినిధుల మని చెప్పకొనుటకే విధమగు నధికారమును లేదని మేమా సమయమున నిరూపించియుంటిమి. ఎమెరీగారు నిన్న కామన్సు సభయందు ప్రశ్నల కొసగిన సమాధానములు గాంచినచో, నామమాత్రులగు నీ ప్రతినిధులు గూడ, సమావేశపు చర్చలలో పూర్తిగ పాల్గొనుటకు వీలులేదని దెలియుచున్నది. ఆ సమావేశమున, భారత దేశమునకు సంబంధించిన వ్యవహారములు చర్చకు వచ్చినపుడు మాత్రమే వీరు ఆహ్వానింపబడుదురట మిగిలిన సమయములయందు వీరు సమావేశమునకు హాజరుగాజాలరు.

అధినివేశ ప్రధానుల సభ కొత్తదిగాదు. ఇదియే ఇంతవరకు సామ్రాజ్య మహాసభ అనుపేరుతో జరుగుచున్నది. ఆ సభలకు, ఇట్టి 'భారతప్రతినిధు'లే హాజరగుచుండిరి. అయినను వారా సభలలో నితరులతోపాటు ఆసాంతము పాల్గొనుట కెట్టి ఆక్షేపణయు లుండెడిదిగాదు. చర్చలు ఆధిపత్యమున ఇపుడది మారినది. భారతదేశపు రాజకీయ ప్రతిపత్తియందు 'అభివృద్ధి' కిదియే చిహ్నముగా బోలు! భారతదేశము అధినివేశహోదా ఇదివరకే అనుభవించుచున్నదని, బ్రిటిషుప్రభుత్వ నాయకులు పైకి యెంత ప్రసంగించినను, ఆచరణయందు, భారతదేశమును కాలనీలకంటె యెక్కువ గాదనునియమును చర్చలు ప్రధాని భారతీయులకు పూర్తిగ బోధపడువరకు నటు లనస్నది. లేనిచో ఈ మాస్పన కెట్టి కారణము గనుపింపదు.

ఈ మహాసంగ్రామ సమయమున తాను ప్రధానమంత్రిపదవిని స్వీకరించినది బ్రిటిషు సామ్రాజ్యమునకు అంత్యక్రియల జరపుటకు గాదని చర్చిలు ఇటీవలగాంచిన ప్రకటనను, సంగ్రామానంతరము సామ్రాజ్య బంధముల మరింత దృఢతర మొనర్చుకొనవలసియున్నదని ఇతర బ్రిటిషు నాయకులును గావించిన ప్రకటనలను జ్ఞప్తికి తెచ్చుకొనినచో ఈ మాటల్ను అర్థముచేసుకొనుట సులభము. సంగ్రామానంతరము బ్రిటను, అమెరికాలు వాణిజ్యమున పరస్పరము పోటీలు పెట్టుకొనక, ఒకటిగ వ్యవహరించుట అవసరమని తెలుపుచు సలీఫాక్సు ప్రభువు ఇటీవల అమెరికాయందు గావించిన ప్రసంగము గూడ గమనింపదగియున్నవి. ఈ సంగ్రామమున శత్రుచర్యలచే బ్రిటను తన వర్తకనౌకాదళమున చాలభాగము గోల్పోయెను. అందుచే సంగ్రామము ముగియు సరికి, బ్రిటనునకు నిలచియుండు వర్తకనౌకలసంఖ్య, వెనుకటికంటె చాల తక్కువగ నుండును. ఇక బ్రిటిషు పరిశ్రమలు గూడ యుద్ధకార్యములలో నిమగ్నములై యుండుటచే బ్రిటను తన ఎగుమతి వాణిజ్యమును చాలవరకు వదలుకొనవలసివచ్చెను. యుద్ధపు ఖర్చులతో బ్రిటనుకు విదేశములలోగల పెట్టుబడులు అదృశ్యమైపోయెను, ఈ విధముగ "ఎగుమతి వాణిజ్యము, వర్తకనౌకలు, పెట్టుబడులు తగ్గిపోవుటవలన—సంగ్రామానంతరము నీనినిదవరకు కంటెను గూడ అధికతరముగ ప్రోత్సహించుకొనుట బ్రిటనుకు చాల అవసర" మనియు, "లేనిచో— 480 లక్షల ఆంగ్ల ప్రజాబాహుళ్యము—సౌఖ్యముల నూట యటుంచి, - అసలు బొంబెలో జీవముల నిలుపుకొని జీవించుటయే కష్ట మగు" ననియు హాలీఫాక్సు ప్రభువు స్పష్టముగ పెల్లడించెను.

భారతదేశము ఆంగ్లప్రజలకు మొదటినుండియు కామధేనువుగ నుపకరించుచున్నది. ఇది చేజారిపోవునో, బ్రిటిషు ప్రజల ఆర్థికస్థితి చాలవరకు శిథిలమై చిక్కువడవలసివచ్చును. భారతదేశము పైనను ఇతర కాలనీలపైనను తమ ఆధిపత్యమును నడలించుటకు ఆంగ్లసామ్రాజ్యవాదు లింతవరకును అంగీకరింపకుండుట కదియే కారణము. సంగ్రామానంతరము బ్రిటనుయొక్క ఆర్థికస్థితి ఇంకను ఎంతక్లిష్టమగునో హాలీఫాక్సుప్రభుని వాక్యముల వలన వెల్లడియగును. ఇట్టిస్థితిలో భారతస్వాతంత్ర్యముపట్ల, చర్చిలు ఎమెరీల వైఖరి నూహించుకొనుట కష్టముగాదు.

అతివేగంగా శత్రు యంత్రాల మరమ్మతు

మాజీ జపాన్ రాయబారి కథనం

స్టాక్‌హోమ్, మే 3:

మిత్రమండలి విమానదాడుల ద్వారా విధ్వంసకచర్యలు ఆరంభించి నప్పటినుంచి అతివేగం చెడిపోయిన యంత్రాలను మళ్లీ మరలు బిగించేసి, జర్మనీ యంత్ర నిర్మాణ శాఖాధికారి ఆల్బర్టు స్పీర్ అద్భుతంగా పనిచేసినాడని చేసు మాజీ జపాన్ రాయబారి షిరొయామా న్యూయార్క్ టైమ్స్ విలేఖరికి తెలియజేసెను. జర్మనీ యుద్ధ పరిశ్రమ మిత్రబల దండయాత్రకు తాళగలదా అని విలేఖరి మాజీ రాయబారిని ప్రశ్నించెను. అందుకు సమాధానంగా షిరొయామారా పై విధంగా ఆరంభించి ఇలా అన్నాడు. "బాంబులు పడుతూ వుండే మిలిటరీ లక్ష్యములుగల ప్రాంతముల పరిసరములలోనే ఘోరగర్భంలో యుద్ధపరిశ్రమలకు అవసరమైన మరలన్నీ సిద్ధంగా, భద్రంగా దాచవుంచబడి వున్నవి. నిజంగా, కొన్ని కొన్ని కార్ఖానాలు (కొండబ్బకి) లోగి ఎంత పనిచేయగా ప్రకారం అవి పనిచేస్తూ వున్నవో మాచెనకికి ఆశ్చర్యం కలిగింది. జర్మనీకి ఇతర సంపత్తులెన్నో వున్నవి. కాని అవి స్వల్పం. జర్మనీకి ముఖ్యంగా జర్మనీకి చిక్కుగా వున్నది"

షిరొయామా ప్రస్తుతం అనుబంధ్య పరిశీలనలు, స్వీడనులోని కొందరు మిత్రరాజ్య సహాయకులను విజ్ఞులతో కలిసి కృషిచేస్తున్నాడు. ఈయన 1941 నుండి 1943 వరకు జర్మనీకి జపాను రాయబారిగా వుండెను. (అ. యు. ప్ర. సంస్థ)

కతియవారులో పడదెబ్బ

వాద్వాన్, మే 3:

ఈ సంవత్సరం కతియవారులో పడదెబ్బ అత్యంత దారుణంగా ఉంది. కొన్ని స్థలములలో అత్యధికోష్ణం 115 డిగ్రీలు ఉన్నది. పడదెబ్బ మూలాన యిప్పటికే అనేక పశువులు మడిసెను. పోట్టుకము, యిల్యాదిరోగాలు వ్యాపించి యున్నవి.

యుద్ధానంతరం వ్యవసాయాభివృద్ధి

భారతప్రభుత్వ ఆలోచనలు

పంటల విషయమై పరిశోధనలు జరుపనంకల్పం

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, మే 4:

యుద్ధానంతర వ్యవసాయాభివృద్ధి

యుద్ధానంతర వ్యవసాయ పునర్నిర్మాణము విషయమై సర్ షిరోజ్ ఖాన్ రేఖాటు సమర్పించిన మెమొరాండమును యిచ్చట మే 8 నుండి 13 తేదీ వరకు సమావేశమగు వ్యవసాయ పరిశోధన సంఘముయొక్క చిన్న ఉపసంఘము పరిశీలించును.

వ్యవసాయ లెక్కలను తయారుచేయు ప్రయత్నము

వ్యవసాయమునకు సంబంధించిన లెక్కలను తత్పూర్వపులేకుండ సమకూర్చు ప్రయత్నము యిప్పుడు కేంద్ర ప్రభుత్వమువారి భర్తుతో పంజాబులో జరుగుచున్నది. అసాము, బెంగాలు, బీహారు, ఒరిస్సా రాష్ట్రములు మినహా తక్కిన అన్ని రాష్ట్రములలోను నిస్తు వసూలుకు క్రమమైన యేర్పాట్లుకలవు. భూమినంతటిని సర్వేచేసియున్నారు. తమ ప్రాంతములో పండుపంటను పట్వారీలు తెలుపుటవల్ల యిప్పుడు నమ్మకమైన లెక్కలు తెలియుటలేదు. వాతావరణమునకును ఫలసాయమునకును గల పరస్పర సంబంధమును కనిపెట్టుట ప్రస్తుత స్కీము ఉద్దేశ్యమైయున్నది. ఈ స్కీము విజయవంతమగునో రాష్ట్రమునకు ఒక లక్ష రూపాయల ఖర్చుతో పంటను సరిగా కనుగొన వీలగునని తలచుచున్నారు. తూర్పు రాష్ట్రములలో రెవెన్యూ రికార్డులు లేకపోవుటవల్ల యిబ్బందులు కలుగుచున్నవి. రాండమైజు పద్ధతి ద్వారా ఎకరములను, ఫలసాయమును నిర్ణయించు స్కీములు బీహారు, ఒరిస్సాలలో అమలులోనున్నవి. వీని ఫలితములను శ్రద్ధగా కనిపెట్టియున్నారు.

బొంబాయికి యుద్ధానంతర వ్యవసాయ ప్లాను

బొంబాయి రాజధానికి యుద్ధానంతర వ్యవసాయ పునర్నిర్మాణ ప్లాను సిద్ధమైనదనియు, త్వరలో నది ప్రకటింపబడునని యు తెలియుచున్నది. వ్యవసాయము రాష్ట్రీయ శాఖయగుటచే ప్రతిరాష్ట్రమువారు తమ తమ మార్గముల ననుసరించి ప్లానును తయారుచేయుచున్నారు. ఈ ప్లానుల నన్నిటిని కలిపి విచారించి కేంద్ర ప్రభుత్వమువారి బాధ్యతను, సహాయమును నిర్ణయించెదరు. వివిధ రాష్ట్రములకు సంస్థానములకు పరస్పర సహకారభావ మేర్పర్చు పద్ధతులనుగూడ నిర్ణయించెదరు. ఇందుకై జరుగు సభలో నగ్రకృత వహించుటకును, యెక్కువ ఆహారము పండించు ప్రయత్నమునకు దోహదముసంగుటకును వ్యవసాయశాఖ సభ్యుడగు సర్ జోగేంద్ర సింగుగారు బొంబాయినుండి ఢిల్లికి తిరిగి వచ్చుచున్నారు.

పండ్లు ఉత్పత్తిదార్ల సభ

భారి ఎత్తున పండ్లుపండించువారి సభ మే 6 తేదీన యిచ్చట జరుగును. పండ్ల వర్తకము విషయమై ఒకే ప్రమాణములను, నాణెమును, ఆరోగ్య వివరణ సూత్రములను నిర్ణయింప వీలగునాయను విషయమును సభవారాలోచించెదరు. ప్రధానవిషయములలో సభవారికి ఏకీభావము కుదిరిన యెడల ఒకచట్టము చేయబూనుకొనవచ్చును. పండ్లవిషయమున అగ్రికల్చరల్ మార్కెటింగుపద్ధతిని ప్రవేశపెట్టవలెననిగూడ సూచించుచున్నారు.

న్యూస్ ప్రింటు సలహా సంఘము

న్యూస్ ప్రింటు సలహా సంఘమువారు ఈ నెల 20 వ తేదీ సమావేశమగుదురు.

భగతన్‌వాలా స్టేషను దోపిడి కేసు

1 నికి మరణ దండనము; మరియొకనికి 7 సం॥ కఠినశిక్ష

అమృతసరము, మే 4:

భగతన్‌వాలా స్టేషను దోపిడికేసులో అదనపు సెషన్సుజడ్జి లాలా కిషన్ నందుగారు తీర్పునెచ్చెను, ఆత్మసింగునకు 302 ఐ. పి. సి. క్రింద మరణ దండనము, బందిపోటు కు యావజ్జీవకారాగారశిక్ష, కుట్రపన్నినందుకు 10 సం॥ కఠినశిక్ష విధించెను ఈ నేరములకు వద్దనుచేసినందుకు ఉద్దేశించినకు 7 సం॥ కఠినశిక్ష విధింపబడెను. ఉద్దేశ్యపు విడుదల చేయబడెను.

ఈ ముద్దాయిలు సాయుధులై వచ్చి 1943 సం॥ జనవరి 6 వ తేదీన భగతన్‌వాలా రైల్వేస్టేషనును దోపిడి చేసి, బుక్కింగు క్లర్కు- రామరఖాయిల్లును కాల్చి చంపిరని ప్రాసిక్యూషనువారు చెప్పిరి. అ. ప్రె.

భారతసమస్యః అధినివేశ సమావేశం

ఎమెరీమంత్రి మౌనం

లండను, మే 4:—

భారతదేశ ఆర్థికాంశకీయ, తదితర సమస్యలు అధినివేశ ప్రధానుల సమావేశంలో చర్చకువస్తునా అని ప్రశ్నించగా ఎమరీమంత్రి ఇలా సమాధానం చెప్పాడు. "అధినివేశ ప్రధానుల సమావేశ వివరాలు రహస్యమైనవి. ఈ విషయాన్నిగురించి నేనేమి చెప్పడానికిగాని, చర్చించడానికిగాని వీల్లేదు."

సాలెన్సను: "భారతదేశానికి ఈ సమావేశంలో ఎందుకు ప్రాతినిధ్యంలేదో తెలియజేస్తారా? కొంచం ఆలస్యమైనప్పటికీ భారతదేశానికి కొంతప్రాతినిధ్యం ఇవ్వకూడదా?

ఎమెరీ: భారతదేశ ప్రతినిధులు నర్చలలో పాల్గొంటున్నారు.

కర్కుపుడ్: "భారతదేశాన్ని మనం ఈ విధంగా వదలివేస్తే, పర్యవసానంగా మనం ఆదేశాన్ని కోల్పోవలసివస్తుందని ఎమెరీమంత్రికి తెలుసునా?" ఇందుకు సమాధానం లేదు. రాయిటర్.

జీతాలు హెచ్చించనందుకు అసమ్మతి

నేటాలులో 18 భారతీయ ఉపాధ్యాయుల రాజీనామా

డర్బన్, మే 4:

నేటాలులోగల శాస్త్రీ కాలేజి అధికారులు ఆ కాలేజిలోని భారతీయ ఉపాధ్యాయుల జీతాలు హెచ్చించుటకు సమ్మతింపనందున 18 మంది భారతీయ ఉపాధ్యాయులు నేటాలు రాష్ట్రీయ విద్యాశాఖవారికి తమ రాజీనామాలు అందజేసిరి. నెటాలులో భారతీయ ఉపాధ్యాయులకు మాత్రమే జీతాలు చాలా తక్కువగా నున్నవని వారు తెలుపుచున్నారు. రాయిటర్.

ఇటలీపోరాటం

భారతీయుల సాహసం

లండను, మే 4:

ఇటలీలోని మిత్రకార్యాలయంనుండి యీక్రిందిప్రకటన యీదినం వెలువడెను.

అష్టమసేనకు చెందిన భారతసైనికులు ఒక చిన్న శత్రుదాడిని తిప్పికొట్టిరి. మన పహరాదళాలు శత్రువులనిన్నిరంగాలలో చురుకుగా వ్యవహరించెను.

నిన్నటిరోజున మిత్రవిమానాలు స్పెజేలో, బ్రిన్డిసీలో, ఫికుల్ టాగియా, ఇన్సెరియా అను స్థలములలో బంతెనలను, పెంటఃగ్లియాలోని రైల్వే యార్డులను బాంబు చేసెను. శత్రువిమానాలు శత్రు సస్యయి కేంద్రాలను రవానా మార్గాలను డాల్మేషియా కోస్తాలో నావలమీదను దాడి జరిగెను. రాయిటరు

ప్రపంచ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్

సభ వాయిదా పడింది

లండను, మే 4:

ప్రపంచ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సమావేశం వాయిదా పడింది మునుపు ప్రకటించినటు జూన్ 5 వ తేదీన జరుగదు. బ్రిటన్ ఇతర దేశాలమధ్య రాకపోకలకు అధికారుల విధించిన నిర్బంధముల కల్ల సభను వాయిదావేయవలసినదని ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ ప్రత్యేకసమావేశంలో తీర్మానించారు.

తటస్థదేశాలకు వ్యాపార సౌకర్యాలు

అమెరికన్ వ్యాపారశాఖాధికారి ప్రకటన

హాట్‌స్ప్రింగ్స్, మే 5:

ప్రస్తుతం శత్రువుల మిలిటరీ స్థలములు పంపుకూడుండే తటస్థదేశాల కంపెనీల వ్యాపారం, యుద్ధంకొరకానే, యథాప్రకారంగా సాగనివ్వడం సంభవంకాదని అమెరికా ప్రభుత్వ వ్యాపార శాఖాధికారి ఫాన్సిస్ రస్సెల్ నేడు ప్రకటించెను.

ప్రస్తుతం 'లిస్టు'లో వున్న కంపెనీల, వ్యాపారస్థుల సంఖ్య దాదాపు 15,000. అమెరికా ఖండంలోని 20 దేశములలో, 5 తటస్థ దేశాలలో, వాటికి ఖండాంతరాలలోగల శత్రు సహాయక వ్యాపార సంస్థలు, వ్యాపారస్థులు అందునా కలిపి లెక్కపెయగా పై అంతనా తేలిందని రస్సెల్ చెప్పెను. ఈ కంపెనీలకు తిరిగి యథాప్రకారమైన వ్యాపార సౌకర్యాలు చాలా నిదానంగా కాని లభ్యం కావని ఆయన తెలియజేసెను.

"గాంధీజీ అంటే మీఅభిప్రాయం?"

లండను, మే 4:

ఒక భారతీయ పత్రికా విలేఖరి ఆస్ట్రేలియా ప్రధాని జాన్ కర్టిను ఇలా ప్రశ్నించాడు:

"గాంధీజీ విషయమై మీ అభిప్రాయ మేమిటి?"

"నా విషయమై ఆయన అభిప్రాయ మేమిటో తెలుసుకొని ముందు చెప్పండి" అని కర్టిను బదులు చెప్పాడు.

దక్షిణాఫ్రికాలో భారతీయుల ప్రార్థన

ప్రభుత్వవిధానంపట్ల ఖండన

జోహన్నస్‌బర్గు, మే 4:

ట్రాన్స్‌వాల్‌లోని భారతకాంగ్రెసుకు చెందినవారు, జాతీయవర్గాలవారు ఇక్కడ సమావేశమై మహాత్మాగాంధికి శీఘ్రమే పునరారోగ్యం కలుగుగాక అని వాంఛిస్తూ ప్రార్థనలు జరిపారు. భారతనాయకులను ఇప్పటికే కారాగారబద్ధులను చేసివుంచిన బ్రిటిషుప్రభుత్వంవారి విధానంపట్ల తమ ఆక్షేపణను తెలియజేశారు. ఖైదువారణ విషయంలోన, దండయాత్రను ప్రతిఘటించే విషయంలోను జాతీయనాయకులు అమోఘంగా సహాయపడగలరని కూడా వీరు ప్రకటించారు. ఫ్లెయింగ్ చుట్టం పోయి అస్థానంలో లైసెన్సింగ్ బోర్డు వస్తున్నందుకు కూడా తమ ఆక్షేపణను తెలియజేశారు.

దేశమంతటా సమావేశాలు

పూనా, మే 4:

గాంధిజీ శీఘ్రమే పునరారోగ్యాన్ని పొందుగాక అని భగవంతుణ్ణి ప్రార్థించడానికి ఇక్కడ ఈ సాయంత్రం ఒకసమావేశం జరిగింది. కేశవరావు జెడ్‌గారు అధ్యక్షత వహించారు. వీరు ఇటీవలనే జైలునుంచి విడదలైనారు.

బక్సారు

బక్సార్, మే 3:

మహాత్మాగాంధి, సరిహద్దుగాంధి ఉభయులు చిరంజీవులై వర్ధిల్లుగాకని ఇక్కడ నేడు ప్రార్థనలు జరిగినవి. ఈ ప్రార్థనలు ఇక్కడ రుద్రయజ్ఞం ప్రారంభమైన ఆరవ రోజున జరిగినవి.

ధార్వాడ్

హుబ్లీ, మే 4:

మహాత్మాగాంధి, సరిహద్దుగాంధి ఇద్దరికీ శీఘ్రమే పునరారోగ్యం కలుగుగాక అని దార్వాడ్ వ్యాపారస్థుల సంఘవాళ్ళు ప్రార్థనచేశారు. గాంధిజీని తక్షణమే విడుదల చేయవలసిందని వైస్రాయికి తంతివార్తా సైతం పంపించారు.

గాంధిజీ శీఘ్రమే పునరారోగ్యాన్ని పొందుగాక అని రాజపాళెంలో జరిగిన బహిరంగసభలో ప్రజలుప్రార్థనలుచేశారు.

వైస్రాయికి సర్ అల్లాడి, సర్ ముత్తా మున్నగు మద్రాసుప్రముఖుల తంతి

మదరాసు, మే 5:

గాంధీజీని తక్షణం విడుదల చేయవలసిందని సేసు సర్ ముత్తా వెంకటసుబ్బారావు, సర్ యస్. గోపాలస్వామి అయ్యంగార్, సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, జి.ఎన్.పెశన, శ్రీనివాసన్, సి. ఆర్. శ్రీనివాసన్, టి. ఆర్. వెంకట్రామశాస్త్రి, టి. టి. కృష్ణమాచారి, లెఫ్టినెంట్ కర్నల్ పండాలే, డి. బ, మురుగప్ప చెట్టియార్ గారలు వైస్రాయికి తంతిద్వారా తెలిపారు.

గాంధీజీజీవితం మానవజాతికి అమూల్యమని ఈ పెద్దలు తమ తంతి వార్తలో తెలియజేసిరి.

కస్తూరీబాయ్ స్మారకనిధి

కలకత్తా, మే 4:

కస్తూరీబాయ్ స్మారక నిధికి బెంగాల్‌లో 5,11,000 రూ సమకూరినది.

బిలాసియా హత్య కేసులో తీర్పు

ముద్దాయిల విడుదల

లక్నో, మే 5:

ఖీరీలోని హత్యకేసులో వ్యాపారస్థులు ఐదుగురు ముద్దాయిలను విడిచివేశారు. ఈ ముద్దాయిలు వేస్టు: బి. బి. సింగ్; భాగవత్ బక్సుసింగ్; సుగబ్సింగ్; శకికీ, అనురాగ్. వీరిపై చేయబడిన ఆరోపణలు రుజువు కావడానికి తగినంత సాక్ష్యం కనిపించలేదట. బి. బి. సింగ్‌గారు తెచ్చిన అప్పీలును న్యాయమూర్తులు కొట్టివేశారు.

బి. బి. సింగ్‌గారికి లక్నో సెషన్సు జడ్జి ఆరేళ్ల కఠినశిక్షను విధించారు. వీరి కొంతకాలం క్రిందట అరెస్టుచేసి తిన్నారు. అప్పీలును కొట్టివేయడం లోగడ అనుష్ఠించిన శిక్ష చాలునని న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారు.

బొంబాయి ప్రేక్షకుడు

విచారణ సంఘం

ప్రజాప్రతినిధులు వుండాలని సూచన

బొంబాయి, మే 4:

బొంబాయి ప్రేక్షకుడు ప్రమాద విచారణసంఘంలో ప్రజాప్రతినిధుల్ని చూడగోనే భారతప్రతినిధులు సైతం వుండడం అవసరమని భారత వాణిజ్య మండలి కమిటీవారు వైస్రాయికి ఒక తంతివార్త ద్వారా తెలియజేశారు.

సింధులో అగ్నిప్రమాదం

రు 50,000 నష్టం

కరాచీ, మే 5:

లాడ్కానుజిల్లా కబార్ గ్రామంలో అగ్నిప్రమాదంవల్ల రైస్‌మిల్లు ఒకటి కాలిపోయి, 50,000 రూపాయల నష్టం వచ్చింది. 30,000 రూపాయల విలువగల బియ్యం నష్టమైపోయినది.

స్థానిక వార్తలు

చింతపండు

మదరాసు, మే 5:

మదరాసు నగరానికి ఉత్తరార్కాడు జిల్లాసుండి 750 టన్నుల చింతపండు దిగుమతి చేయుటకు ప్రభుత్వంవారు ఏర్పాటు చేసిరి. అందులో సరకు కోరు వర్తకులు 11-5-44 లోగా మదరాసు కలక్టరుకి దరఖాస్తు పెట్టుకోవాలి.

ఇండ్లుకట్టుకోడానికి సహాయం

విశాఖపట్నం జిల్లాలో గోలుకొండ తాలూకా బల్లిగాటం గ్రామంలో యిండ్లు కాలిపోయిన 178 కేవలవారికి ప్రభుత్వంవారు రూ 712 యిచ్చిరి.

వాహనం పడుట

మాంబళంలో శ్రీ కోదండరామస్వామి దేవుని గజవాహనం ఊరేగింపు నిన్నరాత్రి జరుగుచుండగ వాహనం తండులిరిగి మోస్తున్నవారిలో కుర్లు (25) చనిపోయెను. ఇంకెవ్వరికి దెబ్బతగ్లేదు. తరువాత చిన్నవాహనంపై ఉత్సవం కొనసాగించబడెను.

బచ్చు జగన్నాథదాసుగారు

శ్రీ బచ్చు జగన్నాథదాసుగారు మదరాసు అడ్వకేటు ప్రస్తుతం చిత్తూరులో ప్రహసనంచదివినవారిపై ప్రభుత్వంవారు అన్నినియమములను తొలగించిరి.

స్థానికసంస్థల గ్రంథాలయాలు

మదరాసు రాష్ట్రమునందలి మునిసిపలు సంఘాలు జిల్లాబోర్డులు గ్రంథాలయములకు రూ 25,000 పంచాయతీబోర్డు గ్రంథాలయములకు రూ 30,000 ప్రభుత్వంవారు గ్రంథాలు కొనుటకై యీయేడు యివ్వనున్నారు. ప్రైవేటు సంఘములకూడ ఈ సహాయానికి జిల్లా విద్యాశాఖవారి ద్వారా దరఖాస్తు పెట్టుకోవచ్చును.

మాంబళం మార్కెటు కేసు

మాంబళంలో త్యాగరాయ రోడు ప్రక్కన కార్పొరేషనువారు చేపల మార్కెటు నిర్మింపరాదని నిటీసివిలు కోర్టు జడ్జి నిన్న తీర్పుచెప్పిరి. చేపల బజారు గోల తీరుమ్యూ నంచరాదనియు, డ్రెయినేజి లేనందున కంపు నిలచి పోవునని యు అక్కడ మార్కెటుకట్టుటవల్ల కలిగు నిబంధనలకు విరుద్ధమనియు జడ్జిగారు తీర్పులో తెలిపిరి. ఎస్. సుబ్బరాయశెట్టి పి. ఎ. ముద్దుకృష్ణయ్యగారల దావాఖర్చులు కార్పొరేషనువారు యిచ్చుకోవాలనిరి.

వస్త్ర వ్యాపారస్థుల సభ

మదరాసు వస్త్రవ్యాపారస్థుల సభ నిన్న సాయంకాలం ఆంధ్రవాణీజ్యసంఘ భవనమునందు గౌ॥ నారాయణదాసు గిరిధరదాసుగారి అధ్యక్షతన జరిగెను. ముందుగా గాంధిగారి విడుదల కోరుచు సభలో తీర్మానించబడెను. తరువాత కంట్రోలు నియమములవల వస్త్రవ్యాపారానికి కలుగుచున్న అసౌకర్యాలు తొలగించమని ప్రభుత్వంవారిని కోరుచు చాల తీర్మానాలు గావించబడెను. కంట్రోలు అధికారులకు తమ యిబ్బందులు తెలియజేయ 15 మంది సభ్యులగల ఉపసంఘం నియమింపబడెను.

ఉద్యోగుల మార్పు

టి. సి. శివయ్యగారు ఐ. సి. ఎస్. కెల్లూరు అడ్మినిస్ట్రేటరు మే 29 నుండి 5 నెలలు సెలవుపై వెళుతున్నారు. వారి స్థానే టి. ఎ. కృష్ణగారు ఐ. సి. ఎస్. నియమింపబడిరి.

ఎం. ఎ. ఆలంగారు, జిల్లా జనరలు సెన్ససు అధికారులు మే 1 నుండి 1 నెల సెలవుపై వెళుతున్నారు.

సి. భాస్కరరెడ్డిగారు మే 15 నుండి మరి 4 నెలల సెలవుపై వెళుతున్నారు.

సర్ రయలు నాయుడుగారు పోలీసుశిక్షణ జనరలు జూన్ 13 నుండి సెలవు పుచ్చుకొని తిరుగు తిరిగి పనిచేయవలసి వుంటుంది.

డి. ఆర్. శ్రీనివాసన్‌గారు, కడప పోలీసు డిప్టీసూపరింటెండెంటుగా నియమింపబడిరి.

కురుపులను త్వరగా మాన్పుకొండి

చీముపట్టి బాధకరమైనకురుపులు పోగొట్టుకోవచ్చును:— వాటిని వేడినీటితోను, కూటికూర సబ్బు Cuticura Soap తోను కడిగి కూటికూర ఆయింటుమెంటు Cuticura Ointment ను కురుపుపైన రాయుడు.

Cuticura OINTMENT

కూటికూర ఆయింటుమెంటు

CUTICURA OINTMENT

6-5-44 రాజా డైమండ్ ఇండస్ట్రీవారి

కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK

RANGOON — NAMEDHENU MARK — CHEMICAL PACKING

REGISTERED

ప్రస్తుతకాలపు నవీనతగలకు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా ట్రేడ్‌మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాబువ్యాపారులయొద్దను దొరకును.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,

పెద్దబజారు, :: తిరుచినాపల్లి.

పార్టనర్లు: ఎం. రామస్వామి శెట్టి అండ్ సన్స్, ఆర్. సౌరిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎస్. రామచంద్రన్ పిళ్లై.

Prompt attention to V. P. P. orders.

కోహినూర్ రోల్డ్‌గోల్డు ఆభరణములు

కోహినూర్ ఆభరణములు అన్నిషాపులలో దొరకును ఎప్పటికిరంగుపోక గ్యారంటీగాయుండును గిల్టువస్తువులనరోల్డు గోల్డువస్తువులని అమ్ముచారిమాటలను నమ్మిమోసపోకుడు.

కోహినూర్ రోల్డ్‌గోల్డుకో చెరిలకలపూడి.



స్వాన్స్ ఆయిల్ మిల్సు, లిమిటెడ్., బాతాల, లాంబాయి 16. సేల్సుడిపో: 21 లేకర్‌స్ట్రీట్, బి.టి. కలకత్తా.

రాష్ట్ర వార్తలు

(మా విలేకరులు వ్రాసినవి)

కుమారదేవం

మే 3: గత 27 వ తేదీన శంకరజయంతి ఉత్సవములు ఇచట పంగల సుబ్రహ్మణ్య శాస్త్రిగారి యధ్యక్షతను జరుపబడెను.

శ్రీకాకుళం

మే 2: కస్తూరిబాయి, వేపుపరపు రామదాసు పంతులుగార్ల మరణమునకు సానుభూతి తెల్పుచూ స్థానిక పురపాలక సంఘమువారు తీర్మానము గావించిరి.

పురుషోత్తమపల్లి

మే 3: కాకినాడ కాలేజీ ఇంటర్మీడియేటు విద్యార్థి ఈద్పుగంటి సూరన్న ఈ 1 వ తేదీన, టైఫాయిడ్ జ్వరంతో బాధపడి, మరణించిరి.

చీరాల

మే 3: యూరప్ టెక్స్‌టైల్ ఫెడరేషన్ వారిసభ చుంచూరి వీరాస్వామిగుప్తగారి అధ్యక్షతను జరిగినది. అకారణముగా నూలు వర్తకుల నూలు లైసెన్సులను రద్దు చేసినందులకు నిరసించుచూ, తిరిగి లైసెన్సులు జారీచేయగలందులకు కోరుచూ తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

భీమునిపట్నం

మే 2: రెడ్‌క్రాస్ సహాయార్థం మునిసిపల్ కమీషనరు జి. రంగయ్యపంతులు, స్థానికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. కె. ఆర్. దీక్షితులుగార్ల అధ్యక్షతన ప్రదర్శింపబడిన నాటక ప్రదర్శనమునకు రు 436 లు వసూలైనవి.

నరసాపురం

మే 3: ఇంపీరియల్ బ్యాంకు గిడ్డంగి అధికారి యం. బాపయ్యగారి రిచటినుండి బదిలీ యగు సందర్భమున వారి గౌరవార్థం స్థానిక పురప్రముఖులు లేనీటి విందొసగిరి. సబ్ జడ్జీగారు అధ్యక్షత వహించిరి

స్థానిక సబ్‌కోర్టు, మునసబు, కోర్టులు వేసంగి సెలవలకు మూసివేయ బడినవి. తిరిగి జూన్ నెలలో తెరవబడును.

వాసపాములు

ఏప్రిల్ 30: డి. రాజగోపాలరావు గారు వారి శిష్యులు కొడాలి అచ్యుతరావుగార్లచే నాంపల్లి నేమన ఆంధ్రభాషా నిలయములో, జాగీర్దార్, జానకి రామరావుగారి అధ్యక్షతను శుక్రవారము హిప్నాటిజమ్ ప్రదర్శనము చేసిరి.

తెనాలి

ఏప్రిల్ 30: తెనాలి కో ఆపరేటివు స్టోర్సు సమావేశము శ్రీ కొమ్మూరు కాశీవిశ్వనాథం శ్రేష్ఠిగారి అధ్యక్షతను జరిగి 1942-43 సంవత్సరాంతపు ఆడిట్ రిపోర్టు ఆమోదించుచు 1943-44 సం॥లకు బడ్జెట్టు ఆమోదించుచు తిరిగి సూపర్‌నుమరరీ ఎన్నికలు జరుపు విషయము పోస్టుపోను చేయుచు తీర్మానించిరి.

గుంటూరు

మే 3: నిన్న సాయంకాలం గుంటూరు హిందూ కళాశాలా భవనంలో జిల్లాసంస్థల ప్రతినిధులసభ వి. వి. పి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను జరిగింది. ఆహారధాన్యముల విషయంలో ప్రజల ఇబ్బందుల గూర్చి టి. సత్యనారాయణ, యస్. వి. యల్. నరసింహం, పి. యస్. టి. శాయి, తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగార్లు ఉపన్యసించిరి. పిమ్మట గుంటూరు ఆహారకమిటీ ఒకటి ఏర్పాటు చేయబడెను.

తిరుపతి

మే 1: ఈ జిల్లా తిరుపతి మునిసిపల్ పాకీపనివాండ్రు పనికిరాలేదు. సాయంత్రము మునిసిపల్ కమీషనరు, శ్రీ పొనకా పిచ్చిరెడ్డిగారి వద్దకు వెళ్లి తమకు యుద్ధబత్తా యివ్వనలయుననియు, యిస్తుపిచ్చుబియ్యము చాలదనియు, మంచిబియ్యము యివ్వనలయుననియు కోరిరి. పోలీసు యిన్స్‌పెక్టరు శ్రీ గోవిందరెడ్డిగారు మూడు దీర్మము విచారించిరి.

అధికారులు దీర్మము కావలసిన దానిని చేయుటకు ప్రయత్నించెదమని తెల్పిరి.

పోలంపేట

మే 1: అనంతపురంనుండి బదిలీ అయి వచ్చిన శ్రీ దామెర సూర్యనారాయణ స్వామిగారు శ్రీచిలకమర్రి బగన్నాథాచార్యులుగారి వద్దనుండి పోలంపేటల్లా మునసబుగా చార్జీసుకొనిరి. శ్రీ జగన్నాథాచార్యులుగారి గౌరవార్థము జిల్లా మునసబులుకోర్టు ఉద్యోగస్థులను బవుసుహాలు క్లబ్ మెంబర్లు న్యాయవాదులు అల్పాహార విందులు నొసగిరి.

పేద పెద్దలుపనులు పోలంపేట మునసబుకోర్టు మే 14 తేదీని మూసి తిరిగి జూను 25 తేదీని తెరచెదరు.

వార్షికోత్సవాలు

జగన్నాథపురం:— ఇచటి పుల్లమరాజు హైస్కూలు ఎలిమెంటరీ స్కూలు వార్షికోత్సవం పుష్కరుడు రేడి స్కూళ్ల డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వి. రామారావుగారి యాజమాన్యమున గత 30 తేదీ జయప్రదంగా జరిగింది. పాఠశాల మేనేజరు శ్రీ పి. చెంద్రాజీగారు వార్షిక నివేదికను జదివిరి.

భీమునిపట్నం:— స్థానిక మునిసిపల్ హైస్కూలు 22 వ వార్షికోత్సవము గత నెల 28 వ తేదీన పురపాలకసంఘాధ్యక్షులు రాజగోపాలరావు నాయుడుగారి యధ్యక్షతను జయప్రదముగా జరుపబడెను. విద్యార్థినీ విద్యార్థులు ఆంగ్ల, ఆంధ్రనాటకములనుండి కొన్నిరంగముల ప్రదర్శించిరి.

సమావేశాలు

12 వ ఆంధ్రరాష్ట్ర ఆది ఆంధ్ర మహాజనసభ బళ్లారి మునిసిపల్ హైస్కూల్ భవనమున మే 11, 12 తేదీలందు రాయుడు గంగయ్యగారి అధ్యక్షతను జరుగుననీ, మహాసభను శ్రీ వేముల శూర్మయ్యగారు ప్రారంభించెదరని ఆదవానీ విలేఖరి వ్రాయుచున్నాడు.

గన్నవరము తాలూకా వ్యవసాయ కూలీ సంఘసాధారణ సభ్యుల సమావేశము వెల్దిపాడులో మే 14 న ఉదయం 8 గంటలకండి జరుగును. అని సంఘ కార్యదర్శి వ్రాయుచున్నాడు.

10 వ అఖిల భారత ఆర్యవైశ్య యువజన మహాసభ

తెనాలి, మే 2:

నెల్లూరుజిల్లా పరిచేడు గ్రామములో జరుగనున్న 10 వ అఖిల భారత ఆర్యవైశ్య యువజన మహాసభకు అధ్యక్షులుగ శ్రీ కొల్లా కాశీవిశ్వనాథం గుప్తగారిని నరసరావుపేటలో జరిగిన కేంద్రసంఘ సమావేశములో నిర్ణయించిరనియు, మహాసభా ప్రారంభకులుగా శ్రీ అల్లాడి వీరయ్య గుప్తగారిని ఎన్నుకొనిరనియు, సభలు మే నెల మూడవ వారములో జరుగునని కార్యదర్శి త్రిపురమల్లు లక్ష్మయ్య గుప్తగారు తెలియజేయుచున్నారు. స్వ. వి.

మే దినోత్సవములు

ఈనెల 1వ తేదీన 'మే' దినోత్సవములు పుయ్యూరు, గుత్తి (యం. యస్. రైల్వే పనివారల సంఘం) విజయవాడ (రైతు సంఘం) ముదపల్లి (స్థానిక రైతుసంఘం) రామచంద్రపురం (స్థానిక రైతుసంఘం, కమ్యూనిస్టుపార్టీ) అమలాపురం (తాలూకా రైతుసంఘం) జాగర్లమూడి (కమ్యూనిస్టు పార్టీ) నూరంపల్లి (స్థానిక రైతు కూలీ సంఘాలు) నెల్లూరు (స్థానిక కమ్యూనిస్టు పార్టీ) వీరవాసరం (కమ్యూనిస్టుపార్టీ, గ్రామరైతుసంఘం) కాకినాడ (ట్రేడ్ యూనియను కౌన్సిల్) ఆత్మకూరు (కమ్యూనిస్టు పార్టీ) మున్నగు చోట్ల జరుపబడినట్లు వార్తలు వచ్చినవి.

'శ్రమజీవి' పై పరువునష్టము కేసు కొట్టివేయబడెను

19-9-1943 తేదీ ఆదివారంనాడు జూన శ్రీ కృష్ణా జిల్లా ఆపరేటివు స్టోర్సు, రాజమండ్రియొక్క ఆర్థికదుస్థితిని గురించి శ్రమజీవిలో ప్రకటింపబడిన వ్యాసముపై సుబ్బారావుగారు శ్రమజీవి సంపాదకులు అయిన శ్రీ చిలకమర్తి చక్రనారాయణ ఆచార్యులుగారిమీద సి. పి. సి సెక్షను 500 క్రింద రాజమండ్రి అడిషనల్ ఫస్టు క్లాసు మేజస్ట్రేటు కోర్టులో దావా వేసియున్నారు.

26-4-44 తేదీని ప్రస్తుత ఎడిషనల్ ఫస్టుక్లాసుమేజస్ట్రేటు శ్రీ కావలి సుబ్బారావుగారు తీర్పు చెప్పుచూ ఫిర్యాదు పేరము ఋజువుకాలేదనిన్నీ, కేసు కొట్టివేయుచు శ్రమజీవివారు నిర్దోషులనీ తీర్పు చెప్పారు.

రుసేవల దొంగతనం

తెనాలి, మే 2:

కంచర్లపాలెంగ్రామ పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ చుక్కపల్లి రాఘవయ్యగారు వారి కుటుంబము యింటిలో లేనిసమయము చూచి యింటితాళములు పగులగొట్టి ఎవరో యింటిలో ప్రవేశించి 5,000 లరూపాయిల వెండి బంగారు నుండినవలపు హరించిరి. పోలీసువారికి రిపోర్టుచేయబడెను. పోలీసువారు దర్యాప్తు గావించుచున్నారు. (స్వ. వి.)

వీరవాసరంలో ఇల్లుసోదా

మే 2: వీరవాసరం గ్రామంలో శ్రీ మద్దాలి బాలాజీరావుగారి ఇల్లు సి. ఐ. డి. పోలీసు ఇన్‌స్పెక్టరుగారు, మరికొందరు అధికారులు పోలీసువారుకన్నా సోదాచేసి నిషిద్ధ కాగితములు ఏమియు దొరకలేదు. సుమారు 2 గంటలు సోదాచేసిన తర్వాత మాదకు క్రింటర పెద్దాపు రామచంద్రరావుగారు తణుకుపోయి కైలునుండి విడుదలయ్యి ఇంటికి వస్తున్నాడని తెలిసిన ఉత్తరం, మరికచోటనుండి వ్రాసిన ఒక ఉత్తరము తీసుకొని పోయినారు. ఇల్లు సోదా చేసినప్పుడు శ్రీ బాలాజీరావుగారు గ్రామంలో లేరు. ఒ. వి.

వివాహము

ఏలూరు శ్రీ రామకోటి సమాజము వ్యవస్థాపకులును, వర్తక ప్రముఖులును అగు శ్రీ మాడా నారాయణగారి సోదరుడు రామారావుగారి జ్యేష్ఠపుత్రుడు చి॥ నాగభూషణమునకును, విశాఖపట్టణం కాపుగర్వస్థులు శ్రీ దుర్గా సత్యనారాయణగారి ప్రథమపుత్రి చి॥ సౌ॥ మహాలక్ష్మికిని ఏలూరు వారి స్వగృహములో 29.4.44 శనివారంరోజున పాణిగ్రహణ మహోత్సవము జయప్రదముగా జరిగినది.

పత్తేపురమునకు శ్రీ జయపురాధీశ్వరుల రాక

ఏలూరు, మే 1:

పత్తేపురం వాస్తవ్యులైన శ్రీ చింతల పాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తి రాజుగారి ఆహ్వానముపై జయపురాధీశ్వరులు సాహిత్యసామ్రాట్ శ్రీ విక్రమదేవవర్మ మహారాజావారు పత్తేపురం వచ్చిన సందర్భమున ఏప్రిలు 29 వ తేదీ సాయంకాలం ఏలూరు సాహిత్యమండలి వారిచే సాహిత్యగోష్ఠి జరుపబడెను.

ప. గో. జిల్లా కస్తూరిబాయి స్మారకసంఘము

ఏలూరు, ఏప్రిల్ 30:

ఈ జిల్లాలో శ్రీమతి కస్తూరిబాయి స్మారకసంఘ మేర్పర్చుటకు శ్రీ బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతను 21 వ తేదీన బహిరంగసభ జరుపబడి అం దీక్రిందివారు సంఘముగ ఎన్నుకొనబడిరి.

అధ్యక్షులు: శ్రీ తుమ్మలపల్లి వీరభద్రంగారు (పిప్పర), ఉపాధ్యక్షులు పి. ఆర్. వి. కే. రంగారావు జమీందారుగారు (దొమ్మేరు), శ్రీ జవ్వాది లక్ష్మయ్యగారు (పెనుగొండ). కార్యదర్శులు, డాక్టరు దుగ్గిరాల రాజశేఖరరావు, శ్రీమతి మూల్పూరి చుక్కమ్మగార్లు కోశాధిపతి శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు. ఆయా తాలూకాల కన్వీనర్లు. ఏలూరు, శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణవరప్రసాదరావు, తాడేపల్లిగూడెం: అధ్యక్షులు: కొవ్వూరు (కేశరాజు అప్పారావుగారు తణుకు శ్రీ చెరుకువాడ వెంకటనరసింహంగారు నరసాపురం, శ్రీ చేకూరి అచ్యుతరామరాజు, చింతలపూడి. శ్రీ గద్దె విష్ణుమూర్తి, పోలవరం, శ్రీ దు. రాజశేఖరరావు. (స్వ. వి;)

గుంటూరులో రేషనింగ్

గుంటూరు, మే 2:

గుంటూరులో బియ్యపు రేషనింగ్ జూను మొదటి తేదీకి కూడా వచ్చేపరిస్థితులు యేర్పడలేదు. ఇంకను లెక్కలు తయారగుచునే యున్నవి. రేషనింగ్ 'జూను' 15 వ తేదీన లేక జూలై 1 వ తేదీన గుంటూరులో ప్రవేశపెట్ట కలుగదురని తెలియుచున్నది. (స్వ. వి.)

చాదేపల్లి

మే 1: నిన్న శ్రీ కె. యం. రామయ్యగారి అధ్యక్షతను గ్రామ సౌకర్యములకు తగిన పనిచేయుటకు ఒక యువజన సంఘం స్థాపింపబడినది. కె. లక్ష్మయ్య (ప్రెసిడెంటు) జి. రామలింగయ్యశెట్టి (వైస్ ప్రెసిడెంటు) పి. శ్రీనివాసయ్య (కార్యదర్శి) యస్. వెంకట్రామయ్య (కోశాధికారిగా) ఎన్నుకోబడిరి.

ఒ. వి.

గుంటూరు

మే 1: నిన్న హిందూ కళాశాలలో గుంటూరు సోవియటు మిత్రమండలి ఆధ్వర్యము క్రింద విజయవాడ వాస్తవ్యులైన డా॥ ఉప్పల లక్ష్మణరావుగారు "26 సం॥ సోవియటు రష్యా అభివృద్ధిని గూర్చి" ఉపన్యసించారు. టి. చిదానందం అధ్యక్షత వహించారు.

గుంటూరు సోవియటు మిత్రమండలికి డా॥ యస్. మల్లికార్జునరావు అధ్యక్షులు, శ్రీ ఎస్. వి. యల్. నరసింహం కార్యదర్శి, శ్రీ కట్టమ్మ్య సహాయకార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

మే 2: గుంటూరులో హెడ్డు పోస్టు ఆఫీసు పోస్టుమాష్టరుగానున్న శ్రీ సి. వి. సభాపయ్యగారు తమ ఉద్యోగమునుండి విరమించారు. వారికి నిన్న పోస్టలు సంఘమువారు టీపార్టీ ఇచ్చినట్లు తెలుస్తుంది. స్వ. వి.

కొట్టు పనివారల సంఘం

తెనాలి, మే 2:

శ్రీ కొప్పరావూరి సత్యనారాయణ గుప్తగారి అధ్యక్షతను స్థానికమగు పూలులోని సుమస్థలందరకు వివిధ రకముల వారు, 200 మంది సమావేశమై ది షాప్ ఎంప్లాయిస్ యూనియన్ అను పేరుతో నొక సంఘమును స్థాపించిరి. కార్యవర్గము ఎన్నుకోబడెను. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ తుంగస్వామిగారు

గుంటూరు 3: ఈ 3 వ తేదీ వుదయం కైవల్య రామచంద్రరావుగారి తీమణి తుంగస్వామిగారు మరణించిరి. క్రింద తెలిపిన సంవత్సరములుగా వీరు తుయ్యాళ్ళచే బాధపడుచుండిరి.

మదరాసు ధరలు

మదరాసు, మే నెల 5:—

వేడుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుట్రాస్ట్రాంగ్ గిడ్డంగులు) క్రొత్తరకం పెనిన్‌సులా గిడ్డంగులు 72-0-0 నుండి 73-0-0 అపిమెలెం 69-0-0: 71-8-0 వేడుపెనగ మూలె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగండి) 1 కి చెక్కురకం 160-0-0 ఎక్సుపెల్లర్ పేల్సుబత్సులోవహా 166-0-0 టు 167-0-0 పెంకాయ మూలె 38 పౌనుగల రత్నాలు 1 కి 17-0-9 కొబ్బరి కాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: అముదము (సిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగండి 1½ వ రకం 201-0-0:

చక్కెర: కాన్పూరు 45 12-9. 48-14-3

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, మే 5:

పెండి హాజరు	188-8-0
,, సెటిల్మెంటు వాయిదా	186-12-0
బంగారు హాజరు	75-9-0
,, సెటిల్మెంటు వాయిదా	75-9-0
సవరను	51-14-0

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే నెల 4:—

న్యూయార్కు ప్రత్తి: మే	21.12/21.12
జూలై	20.58/20.58:
అక్టోబరు	19.91 19.91
డిసెంబరు	19.70/19.70
జనవరి	19.62/19.62
మార్చి	19.50 / 19.50
మిడ్లింగ్ హాజరు	21.51
జూలై (గరిష్టధర)	20 58
(కనిష్టధర)	20-54

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20 55
నిన్న ,,	20 50
నేటి ముగింపు వెల	20 58
నిన్న ,,	20 55

మదరాసు రేడియో

8-5-1944 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 1.0 యం. వెంకటస్వామిరాజు (గోటు వాద్యం) 1,40, 3 కీర్తనలు 2-10 వి. లీల. 2-30; యం. యస్. వరదరాజన్ సా॥ 4-30 సి. కే. ఆర్. వెంకటేశన్ 5-30; రా॥ 8-30 యం. యస్. శివరాజన్ 6-40 జంత్రసమ్మేళనం సా॥ 7-0 రా॥ 10-0 వెంకురామయ్య (మురళి) 8-0 "టులెట్" తెలుగు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-40 రంగస్థలం నుండి కార్యక్రమం 7-0 యుద్ధకాలపు పైనా, (తెలుగు ప్రసంగం) 7-10 గ్రామీయులపై తెలుగులో ప్రసారం 9-30 సి. యస్. రాజం.

గొప్పరకం రిస్టువాచి

ప్రతి గడియారమునకు రాళ్లు వేయబడినది. స్టైల్ తయారింపు, 5 సంవత్సరాల గ్యారంటీ. పైము సరిగా చూపును. గుండ్రపు క్రోమియం కేసు రు 16/- మేలురకం రు 18/- స్టీంలైను రు 20/- గోల్డుప్లేటెడ్ రు 22/- మంచిరకము రు 25/- మేలురకం రు 28/- రెట్లాంగ్లర్ రు 30/- రోల్డుగోల్డు 10 సం॥ గ్యారంటీ. రు 35/- 15 జాయల్సు 12 సం॥ గ్యారంటీ. రు 40/- మేలురకం రు 45/- పోస్టేజి అ 10 లు. 2 గడియారాలకు పోస్టేజి వుంటుంది. కాబట్టి యిందీషులో వ్రాయుడు.

UNIVERSAL WATCH CO., (A. P.
103, Hari Ghosh Street, Calcutta.

ప్రతివారికి సహజసిద్ధమైన సుఖ విరేచనకారి

మీరు నీరసముగా నున్నారా? ఎల్లప్పుడు అలసటగా నున్నారా? ముక్కోపిగా నున్నారా? ఆకలి మందగించినదా? తలనొప్పిచే బాధపడుచున్నారా? పిత్తము ఉన్నదా? అజీర్తికలదా? చర్మవ్యాధులచే బాధపడుచున్నారా? అట్లయినచో మీరు మలబద్ధకమువలన బాధపడుచున్నారు. మీకు లిక్సెన్ అవసరము.

లిక్సెన్ కేవలము వనస్పతి సంబంధమైన సుఖ విరేచనకారి. అది పరిశుద్ధమైనది. అందరు సేవింపవచ్చును. లిక్సెన్ మలబద్ధకమును శీఘ్రముగ నివారించును.

LIXEN

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.

(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు చేయబడినది.)

క్లయివ్ బిల్డింగ్సు, కలకత్తా.



L3 137.

"లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్రాయికి

కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మమ్మగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.

లక్ష్మమ్మ:—పొడక్కా! ఏమంటారా! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారికొట్లో కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంతేనా ఆగక!

సరస్వతి:—ఆ అడ్రసు నాకుకూడ చెపుదూ తెప్పించుకుంటాను.

లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

హార్డువేర్ & మెటల్ యిండస్ట్రీస్ కంపెనీ,

HAUZ QAZI, DELHI.

ఐరన్ టబర్ & పాడ్‌బోల్టు, ఆల్ డ్రాప్సు, కీళ్లు, గొలుసులు, స్క్రూ డ్రైవర్లు, సుత్తెలు, రెంచీలు, స్పానర్లు, వైసులు, ఊలులు, స్లైయిన్ ఐరన్‌లు, హాస్ పా స్లేట్లు, ఐరన్ స్టడ్ పైప్ ఫిట్టింగులు.

అన్నిరకాల కట్టడపు పరికరములు, పనిముట్లు నన్నయి చేయబడును.

వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

కొద్ది ప్రతులు ప్రింటుకాబడినవి. త్వరపడుడు.

— అనుభవ —

హోమోపతి పశువైద్యచింతామణి

గ్రంథకర్త:—డాక్టరు బి. యల్. నారాయణరావు, (మానవజంతు వైద్యులు).
పీఠికకర్త:—డా॥ లంక రామారావు (ప్రిన్సిపాల్ H. M. కాలేజి, కాకినాడ.)

ఇది శాస్త్రసమ్మతమగును, అనుభవపూర్వకమగును, వ్రాయబడిన అమూల్య గ్రంథము. ఇందు హోమోపతి చికిత్సలేగాక, ఆంగ్ల, ఆయుర్వేద చికిత్సలును తెలుపబడినవి. నోరులేని పశుజాతికి నిరపాయకరమగు చికిత్స చేయవలచు, ప్రతి హోమోపతి, ఆయుర్వేదవైద్యులకు అత్యవసరమైన గ్రంథరాజము. హోమోపతి మెడికల్ కాలేజివారి పాఠ్యగ్రంథము. దీనివెల రు 4-0-0 లు. హోమోపతి మెడికల్ హాల్, చోడవరం, S.O. కింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిశెంబరు)

అనుమతింపబడిన మూలధనం రు 3,50,00,000 | వెల్లింపబడిన మూలధనం రు 1,68,13,210
రిజర్వుకాకపోయిన మూలధనం రు 3,36,26,400 | రిజర్వు, తదితర నిధులు రు 1,48,32,000
తి 30-6-43 వరకు డిపాజిట్లు మొత్తం రూ. 72,27,68,300

హెడ్డాఫీసు: మహాత్మాగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.

ఇండియాలో అంతటా 180 బ్రాంచీలు, వే అధికులు గలవు. మానేజింగు డైరక్టరు: హెచ్. టి. జాన్, టి. డి. డైరెక్టరు:—సర్ హెచ్. పి. మోడి, కె.బి.యి. (చైర్మన్), హరిదాస్ మూలజీదాసగారు, ఆర్. జేకర్ టి. దులాక్ నాథు, దినేశ్ టి. రోయల్‌సాను, విఠల్‌దాస్ రంజాయి, మార్ మొహమ్మద్ ఎం. చినోయగారు, ఇ పూలరాం లాడ్ లాంగారు. వరంగల్ ముల్‌రాజ్ ఖాటుగారు, సర్ ఆర్. జేకర్ (లాల్, కె.టి., హార్నిమన్ సర్కిల్ కమిస్సరైటోగారు

అన్నివిధములగు బ్యాంకింగు వ్యాపారము చేయబడును. వరతులమ్మువారి ఆలికోరుడు.

దక్షిణ ఇండియా బ్రాంచీలు:-అదోని, అల్లెప్పి, బెంగుళూరు, బెజవాడ, కొచిన్, కోయంబత్తూరు, కోన్(బ్రోణాచలం), ఎర్నాకులం, సంతకల్, కొయిలోట్టి, గుంటూరు, మదురై, మంగళూరు, మలబార, నరసాపురం, పాలక్కాడు, పాలిచ్చి, సేలం, తిరువళ్ళూరు, ట్రిచినాపల్లి, తెనాలి, పుడుమలపేట, వినుకొండ, విరుధునగర్, తిరువల్వేలి, కడప, యిరోడ్, పొలిపుత్తి, రాజమండ్రి, తిరువనంతపురం, క్విలాన్, పలూరు, గుంటూరు, తెనాలి, దిండిగల్, కరూర్, పుంచలూరు, రాజాపాలయం. లండన్ ప్రతినిధులు:-బార్క్లేస్ బ్యాంక్ లి. మొదర్సు మిడ్‌లాండ్ బ్యాంక్ లి. న్యూయార్కు ప్రతినిధులు:-ది గ్యారంటీ ట్రస్టు కం. న్యూయార్కు.



మలేరిడాల్

ఇది మలేరియా జ్వరము, చలిజ్వరము, వాటి వ్యాధులను నివారిస్తే పోగొట్టును.

జంబు అండ్ కో
మద్రాసు.

గౌరవులు! ప్రత్యక్ష పోటీ!
నగరము లందరు-బాబులకివమును పొందుచేయుచున్నను.

ఉంగరములు

ఇవి బంగారు గిల్టువేసి నవి కావు. లోపల రోలుడు కడ్డిపిన బంగారు రేకు తొడగబడి యుండి. కొద్ది ఖరీదుకి ఎక్కువ గౌరవము.

మా వాతావారులందరు మా టి.వి.యస్. గోల్డ్ మెటల్ వంటి కొన్ని సంవత్సరాలయిన తరువాత వన్నె తప్పి వున్నవి, అట్లు లేకుండా చేయబడిన దని వ్రాసిన లేబలుతో మేము ఈ టివిగా ల గ్యారంటీ రశీదులను ప్రచారంలోకి పెట్టుకున్నాము.

ఉంగరము 1-కి రూ. 10-0-0.
బ. పి. చార్జి రూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో.,
280, వాల్‌టాక్సురోడ్, పి. టి. మద్రాసు,
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు.
గోదావరి బిల్డింగ్సు, కాకినాడ.

మలోలినా

మలేరియా, కాలఅజార్, అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము, లివర్, స్ప్లీను ఉబ్బరము, కామెర్లు వగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుర్గుణములు కలుగవు. జ్వరాన్ని, జ్వర లక్షణాలను త్వరలో పోగొట్టును. మలేరియాజ్వర పీడితులను గర్భిణిస్త్రీలు కూడ వాడవచ్చును.

RAYMANN LABORATORIES,
Post Box No. 12210, Calcutta.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ,
(2) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, నవాయివ్యాధులకు
గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

పంచి ఫలదోరిరావు పెట్రన్ వారి
చిరధ్వని
తల్లిపాలనువృద్ధిచేయును, అమ్మలకు ఆరోగ్యమును ఆయుర్వేదనిలయము, బెజవాడ.

ఆరోగ్యముగా నుండుటకు కొన్నినియమములు
క్షమించండి— అంతశ్శుచి అన్నింటికన్నా ముఖ్యమైనది!


లాభదమునకును, ఆరోగ్యమునకును
ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్ట్
వ్యవహారాలు బొంబాయిలో
131

కంట్రోలు ధరలలో దొరుకును
వారోనియా
ఫ్లేవర్లు
ఇంగ్లండులో రూ. 1-4 లక్షు 5 చేయబడినవి.
మదాస్ లిక్విడ్ ఫ్లేవర్స్ కంపెనీ, కోయంబతూరు.

సుఖప్రసూతి
ఇది గర్భిణులకు ఆప్తబంధువు. ఆర్తవ దోషము, గర్భస్రావము మున్నగు విఘ్నములను పరిహరించి సుఖప్రసవమును కలిగించును. తల్లి శిశువుల ఆరోగ్యమును సంరక్షించును. గర్భసంరక్షణ క్షేమమును లలో అద్వితీయమైనది.
మదర్ అయుర్వేదిక్ వర్క్సు

అరేబియా ద్వారా నూనెపైప్ మార్గం

పూర్తిచేయదానికి నిశ్చయించు

వాషింగ్టన్, మే 3:

ఈ నగరంలో సమావేశమై పనులు చేయుచున్న పూర్తి రాష్ట్రాలవారు నూనె నిపుణులు పాలస్తీనా అరేబియా పైపుమార్గ నిర్మాణం విషయమై చర్చించినట్లు తెలుస్తున్నది. అమెరికనులు ఈ మార్గాన్ని వేసేటందుకు పూనుకునే పక్షంలో అందుకు బ్రిటిషు వారి ఆక్షేపణ ఏమీలేదని తెలియజేయబడినది. ఇక పాలస్తీనా మాండేట్ (జాతీయతి ధర్మకర్తృత్వం) సంగతి అంటారా, పైపుమార్గం వేసే భూభాగపు రాజకీయాధికారంలో మార్పు వుండదు గనుక మాండేటు మారాన చిక్కేమీ రాదని తెలుస్తున్నది.

ఐనప్పటికీ ఈ పైపుమార్గ నిర్మాణం పూర్తి అయినదాకా నిజంలేదు. ఎందుకంటే అమెరికా నూనెవ్యాపార మండలి దీనికి ప్రతికూలం. అమెరికా సైన్యం నౌకాశాఖలు దీనికి అనుకూలం.

నూనె నిపుణుల చర్చలు

వాషింగుటన్, మే 3:

అమెరికా, బ్రిటన్ దేశముల నూనె నిపుణుల చర్చలు కొంతవరకు జరిగినవి. మధ్యప్రాచ్యంలో నూనె ఉత్పత్తి, అరేబియామీదుగా నూనె రవాణాకు పైపుమార్గ నిర్మాణం, కిర్కుక్‌నుండి హైఫా వరకు మరొక పైపుమార్గం, కొంతకాలానికి ఇరాన్ పెట్రోలియం కంపెనీ నూనెల, విదేశాలలో అమెరికా బ్రిటనుల పరస్పరం నూనె సప్లయి మొదలగు సంగతులన్నీ నిపుణులు సమాలోచనచేసినారు. త్వరలో వీరు తమ చర్చల సర్వసారాన్ని తమతమ ప్రభుత్వాలకు తెలియజేస్తారు.

తటస్థ రాజ్యాలు మిత్రమండలి

ఒక బ్రిటిషుమంత్రి ప్రకటన

లండన్, మే 3:

మిత్రమండలి విజయంపైనే తమ స్వాతంత్ర్య సంరక్షణ ఆధారపడివున్నదని గుర్తించి అక్షరాజ్యాలకు తాము మిలిటరీ సప్లయిలను పంపినందువల్ల యుద్ధకాలం మరింతదీర్ఘం అవుతుందని తటస్థరాజ్యాలు గమనించవలెనని కోరడానికి మిత్రమండలికి హక్కుకలదని నేడు బ్రిటిషు మంత్రి ఎర్ల్ సెల్‌బోర్న్ ప్రభువులసభలో ప్రకటించెను. స్పెయినుతో సమాధానం కుదిరినందుకు బ్రిటిషురాయబారి సర్ సామ్యుయల్ హోర్ నేవను ఆయన అభినందించెను.

బల్గేరియాపై విధ్వంసక దాడి

కైరో, మే 3:

మిత్రరాజ్య విమానాలు బల్గేరియాలోని ఒక పెద్ద నగరంలోని పారిశ్రామిక సంస్థపై విధ్వంసకచర్యలు జరిపిన ఫలితముగా, లక్ష్యములలో కనీసం సగభాగం కాలిపోయినవి.

చెదపురుగు లెంత పనిచేస్తయి!

జోహానెస్బర్గు, (విమానటపా ద్వారా)

దక్షిణాఫ్రికా ఉత్తర ట్రాన్సువాల్ ప్రాంతంలో మెస్సినో అనే గ్రామం ఉంది. ఆ గ్రామంపైకి కొల్లలు కొల్లలుగా చెదపురుగులు తిండికోసం దుడెత్తి వచ్చాయి. బల్లహార్పులు తినేసినాయి. కొట్లు బస్తాయిండ్లు వాటి దాడికిగురి అయినవి. ఇండ్లలోకి వచ్చి దుస్తులపైని గుడ్డముక్కలు కుళ్ళబొడిచేశాయి. బల్లలోకిపోయి పుస్తకాలు సర్వనాశనం చేశాయి. ఇండ్లనివాసాలు తగ్గినై. ఒక ఆసుపత్రిలో గోధుమైన ఒక ఆమె మంచంమీద తండోపతండాలుగా వచ్చేటప్పటికి ఆమెను యింకోచోటికి మార్చాల్సివచ్చింది. కొంతమంది కొంపలువదలి పోవల్సి వచ్చింది. ఎన్నిసంహార ప్రక్రియలు సాగించినా ప్రయోజనం లేకపోయింది.

గ్రీసుయుద్ధవార్తల పరిశీలన

యుద్ధవిలేఖరుల అభిప్రాయం

కైరో, మే 3:

గ్రీసు యుద్ధవార్తల విషయమై ప్రస్తుతం అబులులోనుండే పరిశీలనా విభాగం గూర్చి కైరోలోని యుద్ధవిలేఖరులు నిన్నటిరోజున మధ్యప్రాచ్య సర్వసేనాని జనరలు సర్ బర్నార్డ్ మోంటగొమెరీ, బ్రిటిషు మంత్రి మోయిన్ ప్రభువు, అమెరికా విమాన దళాధిపతి బ్రిగేడియరు వైల్స్, అమెరికా మంత్రి గార్లకు తెలుపు అనుమతి తెలుపుకొనిన. అధికారుల విధానమునకు లోబడకుండే విమర్శలు చేయరాదను విషయమై వీరు అధిక్షేపణ చెలిపారు. రాయిటరు

అటవీశాఖ పునర్నిర్మాణ కార్యక్రమం

అవుపేక పికలు చేయుచు మంచిపనికాదని సూచన

న్యూఢిల్లీ, మే 3:

చిన్న చిన్న గృహాలను నిర్మించడానికి, వ్యవసాయదారుల పని సులువు తగినంత కలప సప్లయి చేయడం, వంటచెరుకు సప్లయి చేయడం, యుద్ధానంతరం ఇండియా ప్రభుత్వ ఫారెస్టు డిపార్టుమెంటు అవలంబించే విధానంలో అతిముఖ్యమైన అంశాలని ఇన్స్పెక్టరు జనరల్ (ఫారెస్టు) సర్ హెర్బర్టు హోవార్డు పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు. పునర్నిర్మాణశాఖవారు ఆలోచించడానికి గాను సర్ హెర్బర్టు ఒక చిన్న నివేదికను తయారుచేశారు. ఆ నివేదికలో వున్న అంశాలనే పత్రికా ప్రతినిధుల సమావేశములో వివరించడం జరిగింది.

ప్రస్తుతం పికలుగా ఉపయోగిస్తున్న ఆవు పేడను ఎరువుగా ఉపయోగించినట్లయితే భారతీయులు నేద్యానికి అవసరమైన ఎరువులో నూటికి 15 వంతులు కలసివస్తుందని సర్ హెర్బర్టు తెలియజేశారు.

వీరు ఇంకా ఈ అంశాలనుకూడా తెలియజేశారు: "ఈ సమస్యను పరిష్కరించినట్లయితే, కోట్లకొలదిగా వున్న భారతకర్షకుల దారిద్ర్యం చాలావరకు తొలగిపోతుంది. తగినంతకలప, వంటచెరుకు సప్లయి చేసినట్లయితే, పొలాలకు చౌకగా, సులభంగా ఎరువు లభ్యమవుతుంది. స్థూలవృష్టితో మాత్రే, భారతదేశ ఐశ్వర్యాభివృద్ధి చాలావరకు కర్షకప్రజల ఆర్థికాభివృద్ధిపైన ఆధారపడి వుంటుంది. పసర ప్రాంతాలనుంచి తగిన కలపను, వంటచెరుకును సప్లయిచేసినప్పుడు మాత్రమే, కర్షకుడి పరిస్థితి అభివృద్ధి చెందుతుంది. వ్యవసాయదారుల సౌకర్యం నిమిత్తం పల్లెసీమలో ఇల్లాంటి అడవులను పెంచడానికి పిలవుతుంది. ఇందుకు 10 సంవత్సరాల కాలవ్యవధి చాలు. వంటచెరుకు సప్లయి చేయగలిగినప్పుడు, తగిన పొయ్యిని ఒకదాన్ని సృష్టించవలసివుంటుంది. కొత్తగా తయారుచేసే పొయ్యి ఆవుపేడ పికలకు ఉపయోగపడేదై వుండకూడదు.

వరదలబాధ, పొలాలు కోసుకుపోవడం మొదలైన ప్రమాదాలను తొలగించడం మరొక విషయం. ప్రతిరాష్ట్రంలో అడవుల అభివృద్ధి నిమిత్తం భూమిని ప్రస్తుతం వున్నదానికంటే నూటికి 20 లేక 25 వంతులు ఎక్కువ చేయాలి. ఈ పద్ధతిని అమలుపరిస్తే బ్రిటిషు ఇండియాలో 700,000 చదరపుమైళ్లు విస్తీర్ణంలో అడవులు తయారవుతవి. ఇప్పటికే 106,000 చదరపుమైళ్ల విస్తీర్ణంలో అడవులు వున్నవి" డేరాదూనలోని ఫారెస్టుకాలేజి" ఇప్పటికంటె రెట్టింపుమంది విద్యార్థులను తయారుచేయడానికి సైతం సర్ హెర్బర్టు ఒక కార్యక్రమాన్ని సూచించాడు. ప్రతిరాష్ట్రంలోనూ ఇద్దరు కన్సర్వేటర్లను, 40 గెజిటెడ్ ఆఫీసర్లను, 18 మంది రేంజర్లను, 5 లేక 6 వేలమంది గార్డ్సును తయారుచేయాలని కూడా ఇతడు సూచించాడు.

యుద్ధానంతరం ఫారెస్టుశాఖ అభివృద్ధి కారణంగా "న్యూస్ ప్రింట్" (పత్రికల ముద్రణకు ఉపయోగపడే కాగితం) తయారు చేయడానికి ఎంతవరకు వీలుంటుందని ప్రశ్నించగా ఇందుకు పనికివచ్చే ఒకరకం చెట్లు హిమాలయాలలో కొన్ని చోట్ల పెరుగుతున్నవనీ, ఐతే అవి మారుభారాన వున్నందున, వాటిని సద్వినియోగం చేయడం కష్టమనీ సర్. హెర్బర్టు సమాధానం చెప్పాడు.

మ్యూజియంలో చక్రవర్తి దస్తూరి

పాట్నా, మే 3:

విమానదాడి సంరక్షక చర్యలకూలాన పాజహాన్ చక్రవర్తి రచించిన ఒక సాధారణమైన పర్షియన్ దస్తూరిగల శిల్పచిత్రం కనిపెట్టబడినది.

పాట్నా మ్యూజియంలోనుంచి,(విమానదాడి సంరక్షక చర్యలకు సంబంధించి) చిత్రములన్నీ మరొకతావుకు మార్చబడినవి మార్పుజరిగిన తర్వాత కొన్నాళ్లకు పరిశీలనం మ్యూజియం వ్యవహర్త అక్కడకు వెళ్ళాడు. ఒక చిత్రాన్ని బయటికి తీసి పరిశీలిస్తూవుండగా, దాని వెనుక భాగంలోనే మరొక శిల్పచిత్రం కనుపించింది దానిపై సాగినట్టి పర్షియన్ దస్తూరి చెక్కివున్నది దానిని షాజహాన్ చక్రవర్తి వ్రాసినాడని ప్రతీతి దానిపై షాజహాన్ సంతకంకూడా వున్నది

ఇన్నాళ్లుగా ఇది తెలియకుండానే మ్యూజియంలో వుండిపోయింది. 'ఫీరోరిసెర్చ్ సొసైటీ జర్నల్'లో ఈ సంగతి వ్రాశారు.

ఆస్ట్రేలియాలో అంగబలం కొఱత

ప్రధాన మంత్రి ప్రకటన

లండన్, మే 3:

ఆస్ట్రేలియాలో అంగబలం కొంతవరకు తగ్గినదనీ, మనవే బ్రిటన్, అమెరికాలు జనాన్ని పంపి తోడ్పడవలసిందనీ నేడు సామ్రాజ్యదేశాల సభలో ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి జాన్ కర్టిన్ విజ్ఞప్తి చేస్తూ ప్రసంగించాడు. న్యూజిలాండ్ ప్రధాన మంత్రి కర్టిన్ విన్నపమును బలపరిచినదని తెలిసింది వీరిరువురి విన్నపము సానుభూతితో పరిశీలించబడుతున్నది ఆస్ట్రేలియా ఆహారోత్పత్తికి ముఖ్యంగా అంగబలం అధికంగా కావలసినదని ప్రధానమంత్రి ప్రకటించాడు.

కొహిమా యుద్ధం

16 నెలలు తరువాయి

చేయుటకు టూపుకారియరు కమాండు 1-1-44 తేదీన ఏర్పాటు చేయబడింది. ఈ విమానాలను నడిపే వైమానికులు బ్రిటిషువారు అమెరికనులు గూర్కాలరు. అమెరికను దళానికి రెండింతలు బ్రిటిషుదళంగలదు.

ఈ విమానాలు జవరలోకన్న ఫ్రిబ్రవరికన్న మార్చి, ఏప్రిలులందు ఎక్కువ టన్నుల సరకుమోసి శత్రువుండ్ల బారిని తప్పించుచుంటూ చుట్టివేయబడిన మనసేనలకు ఫిరంగులకండి వార్తా పత్రికల వరకు సైనికుల కవసరమగు సమస్త వస్తువులు అందజేసిరి. కొందరు వైమానికులు 16 గంటలు ఏకబిగిని ఎగురవలసి వచ్చెను. ఈ దళాధిపతి జవరలు ఓల్డ్సుగారు.

వీరు ముందు జవరలు స్లిముగారి 14 వ సేనకు, ఫ్రిబ్రవరిలో నగకిడాకు కనుమ యుద్ధమునందు, తరువాత 7 వ ఇండియను డివిజను పట్టివేయబడినప్పుడును వేలకొలదిటన్నుల సరకు అందజేసిరి. ఇప్పటికిన్ని ఉత్తర, మధ్యబర్మాలందు, ఇంఫాలు, అరకాను, కలడాను రంగములందు సేనలకు యీ విమానాలద్వారానే సప్లయి లందుచున్నవి.

సరిగ యుద్ధం జరుగుచున్నపుడే మన సేనలకు తనుకభాగాన కాక, ముందుభాగాన శత్రువు ఫిరంగులు బారికి లోపలనే దిగువన ఎగిరి సప్లయిలు పడవేయునపుడు విమానాలు రెబ్బతిని తిరిగివచ్చినవి. ఒక విమానానికి 1000 కన్నాలు గలవు. కాని విమానవట్టం ఎక్కువలేదు

ఈ టూపుకారియరు కమాండునందు ఘనులగు పెద్ద ఉద్యోగులున్నారు. లూయిమవుంటు బేటనుగారి పురోగమనం ప్రారంభంకాగానే వీరి ప్రతిభ యింకను ఎక్కువ వెల్లడి అగును. (అ. ప్రె)

యుద్ధంలోనుండి పరీక్షార్థం పంపుట

మణిపూరు, ఏప్రిలు 30:

దువ్వూరు జగన్నాథరెడ్డి ఐ. ఎ. ఎస్ (ఉత్తర రాష్ట్రాలు జిల్లా) ఉత్తరులు యుద్ధరంగంలో సైన్యంలో పనిచేస్తూనే, తీరిక సమయాల్లో కిరసనాయిలు కొగ్వత్తి దీపాలు వెలుతురులో చదివి లండను రాయలు వైద్య పరీక్షకు కలకత్తాలో హాజరయి ఉత్తీర్ణుడయ్యెను. కెప్టను రెడ్డి 1940 లో మదరాసు మెడికలు కాలేజి యందు ఉత్తీర్ణుడయ్యెను. సర్వీసులో ఉన్నపుడే మెదడు తీవ్రంగా పనిచేసి కష్టమయిన పరీక్షలు ప్యాసుకావచ్చని అతడు విలేఖరికి తెలిపెను.

3 గంటలు ఖైదీలు

కొహిమాపురములో ఏప్రిలు 6 వ తేదీన శత్రువు దాడివచ్చినపుడు ఫీల్డుసప్లయి డిపోలో మున్తు ఇరులాండి, మన్తుస్వామి పిల్లై అను సిపాయి డ్రైవరులు రాత్రంతా దాడి సహించి తెల్లవారుజామున శత్రువుల చేతులలో ఖైదీలయిరి. కాని మరునాడు 9 గంll బ్రిటిషునేన తిరుగుదాడి జరిపినపుడు 30 మంది జపాను సైనికులతో గూడ వీరును ఒక రోడ్డెలవంటగదిలో బ్రిటిషువారి ఖయిదీలయిరి. బయటకు పోబోయిన జపానీయులు కాల్చి చంపబడిరి. వీరు విడుదలయిరి.

వార్తానిరోధ నిరసనం

లండను, మే 4:

బర్మాయుద్ధరంగంనుండి పంపేవార్తలను నిరోధించుట కేవలం దేశరక్షణకోసమేనని యుద్ధమంత్రి సంతృప్తి చెందెనా యని కామన్సుసభలో స్ట్రాసుగారి రచిగిన ప్రశ్నకు మంత్రి హెండర్సనుగారు బదులు చెప్పుచు, సైరుతి ఏషియా కమాండు అధికారులు నిరోధించిన వార్తలగూర్చి ఇండియాలోనున్న ఐదుగురు బ్రిటిషు విలేఖరులు నిరసనం తెలిపిరనియు, నిరోధం దేశరక్షణకొరకే జరిగియుండునని తాను అయినా ఆ వార్తల స్వరూపం మారిగాని చెప్పజాలమనియు, నుడివి.

యుద్ధరంగాలకు యీ దేశ పత్రికల ప్రతినిధులను పంపుట కంగీకరించినప్పుడు, ఫౌనిక ప్రాముఖ్యతగల సమాచారమును మంచివార్తలు నిరోధించకుండా రప్పించుట మంచిదని కాదాయని గలచారుగా రడిగిరి. మిలిటరీ సెన్సర్లు రాజకీయదృష్టితోకూడ నిరోధించకుండా చూడాలని ప్రోత్సుగా రనిరి. ఒక్క యేడాది వరకు వార్తలకేనా నిరోధం అని గలచారు అడిగిరి. జవాబు లేదు. రాయిటర్.

సామ్రాజ్య దేశాలు: విదేశాంగనీతి

ఆస్ట్రేలియా ప్రధాని స్పందన

లండను, మే 4:

పశ్చిమరంగంలో, పసిఫిక్‌లో మిలిటరీ చర్యల చర్చ ముగిసిన పదప సామ్రాజ్య దేశాల ప్రధానమంత్రుల సభలో అంతర్జాతీయ రాజకీయాలను వివరంగా చర్చించారు. విదేశాంగనీతి ప్రస్తావనపై, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి జాన్ కర్టిన్ పత్రికా విలేఖరులతో ఇట్లనెను. "యుద్ధం ఐతే, అందులో చేరడమా లేదా అనే సంగతి నిర్ణయించుకోగల హక్కు ఆస్ట్రేలియాకు వుండవలెను. సామ్రాజ్యంలోని కొన్ని దేశాలు యుద్ధంలో వున్నట్లయితే, సామ్రాజ్యం అంతా అందులో వున్నట్టే. అయితే ఈ దేశాల ప్రధాన మంత్రుల మధ్య మునుపటికన్న ఎక్కువగా పరస్పర సంప్రదింపులు, జరుగవలెను."

జనరల్ స్మట్స్ సభలో ఆత్మానుభవములను వివరిస్తాడు. విమానయాన సర్వీసుల ప్రస్తావన వచ్చినపుడు లార్డు బీవర్‌బ్రూక్ (బ్రిటనినంచి) సభలో హాజరవుతాడు.

సరుకుల పంపకం ఉత్తరువు

త్వరలో జారీచేసెదరు

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, మే 3:

సరుకుల పంపకం ఉత్తరువు తయారగుచున్నదనియు, త్వరలో జారీచేయబడునని యు తెలియుచున్నది. సరుకులు జనసామాన్యమునకు క్రమముగా సరఫరాయగునట్లు చూచుట ఉత్తరువు ముఖ్యోద్దేశ్యమైయున్నది. ఇందుతోబాటు సివిల్ సప్లయిల కంట్రోలర్ జనరలను సి. సి. దేశాయిత్రింద ఒక వస్తునేకరణసంస్థ ఏర్పరుపబడుచున్నది. దీని ప్రధాన కార్యస్థానము బొంబాయిలో నుండును. ప్రజలు ఉపయోగించుకొనదగిన వస్తువులు దేశములోనికి విస్తారముగా వచ్చుచున్నను, వానిలో చాల భాగము దొంగమార్కెటు వర్తకములో నదృశ్యమగుచున్నవి. ప్రజలు ఉపయోగించుకొను వస్తువులు కొంతవరకు యితర దేశములనుండి దిగుమతి యగుచున్నవి. కొంతవరకు దేశములో ఉత్పత్తియగుచున్నవి. ఈ ఉత్తరువు యీ రెంటిలో చాల ముఖ్యరకములకు వర్తించును. దేశములోనికి దిగుమతియగు సరుకులు ప్రభుత్వంద్వారాగాని, దిగుమతిచేయు ప్రయివేటు కంపెనీల ద్వారాగాని వచ్చుచున్నవి. ప్రభుత్వంద్వారా వచ్చు సరకులను వారు వాణిజ్యమార్గములద్వారా పంపకముచేయుచున్నారు. ప్రయివేటు కంపెనీలు దిగుమతిచేయు సరుకులను తనిఖీచేయుటకు, కంట్రోలు ధరలకు ప్రజలకు అమ్మవలెనను షరతుపై వారిని విడుదల చేయుట ప్రభుత్వమువారి ఉద్దేశ్యమై యున్నది. దిగుమతి లైసెన్సులో ఈ షరతు విధింపబడును. దిగుమతిదారులు ఈ షరతుల నంగీకరించువరకు ప్రభుత్వమువారు యిట్టి వస్తువులను రేషనుయందలి తమ గిడ్డంగులలోనుంచెదరు.

యుద్ధఖైదీల మార్పు

లండను, మే 3:

శత్రువు చేతుల్లో మూడేండ్లకంటె ఎక్కువకాలం ఖైదీలుగానున్న బ్రిటిషు యుద్ధఖైదీలను మార్చుటనే విషయమై ఒక విశేషమైన నిర్ణయం జరిగియున్నదనియు, ఆ సంగతి బయటికి తెలుపవీలుసమయమున ఆవిషయం ప్రకటింపబడునని యు, ఈడెన్‌గారు నేడు కామన్సుసభలో చెప్పిరి. (రాయిటరు)

ఈవారపు చిత్రాలు

(మద్రాసులో)

ప్రభాత్—"పృథ్వీవల్లభ"
క్రౌన్—"ఉత్తమి"
బ్రాడ్వే, సారదా—"జగదు ప్రతాపకి"
కాసినో—Du Barry was a Lady.
మినర్వా—Babes on Broadway
రాక్సీ—Commandos Strike at Dawn
సాగర్—"రామరాజ్య"
సెలెక్టు—"పక్షిరాజు"
స్టార్—"శకుంతల"
బ్లిల్లంగ్టన్—"సెంచలక్ష్మి"
పటేండ్—Thank your Luck Stars.
న్యూ ఎల్‌ఫిన్‌స్టన్—A Lady Takes A Chance.
న్యూగ్లోబ్—Pittsburgh

బొంబాయి పత్రికలూ బ్రెట్టు

బొంబాయి, మే 5:

బొంబాయి పత్రికలవారు నేడు మూసివేయబడెను.

హెవీ కెమికల్సు
టెక్స్టయిల్ తదితర పరిశ్రమలకు
టెక్స్టయిల్ తదితర పరిశ్రమలకు అవసరమైన రసాయనములలో కొన్ని ముఖ్యమైన వాటిని రయారుచేయుటకు ప్లాంటు, మెషినరీపరికరాల అవసరములు పూర్తిగైనదని తెలియజేయుటకు సంతోషించుచున్నాము. అతిశీఘ్రముగానే డేనిక్ మరియు హైడ్రోక్లోరిక్సు విస్తారముగా తయారుచేయుటకు నీకును యావత్తు పూర్తియగుటకు గట్టి ప్రయత్నము చేయబడుచున్నది. గత కొన్నిమాసములనుండి మూత్రాపద్రవులు మార్కెటులో విక్రయింపబడుచున్నవి. మా కారాదారుల సౌకర్యార్థమై ముఖ్యమైనచోటులలో స్టాకిస్టులను నియమించుచున్నాము. మూత్రాపద్రవులు విక్రయముచేయదలచిన నష్టమైన పరములు, వర్తకపులు వివరములకొరకు మా వకుక్కుపు వ్రాసి తెలిసికొన గోరెదము.
నేషనల్ కెమికల్సు, లిమిటెడ్.
(మూర్తి అండ్ కో., లిమిటెడ్, మేనేజింగు యేజంట్లు.)
వివరములకు: రిజిస్టర్డు ఆఫీసు:
4, ట్రాన్సు రోడ్, మాండారోడ్, మద్రాసు.

దీనితరువాత యింకోవారం మాత్రమే!
స్టార్ టాకీస్
సర్వత్రా శ్లాఘింపబడిన శాంతారాం ప్రతిభా విశేషం!
శకుంతల
జయశ్రీ - చంద్రమోహన్
అతి మనోహరమైన చిత్రరాజము.
మీరు పండితేతరమీద బొమ్మలను చూస్తున్నట్టుగా కాక, సంఘటన అన్నియు మీ యెదుట ప్రత్యక్షముగా జరుగుతున్నట్లుగా వుండును.
స్త్రీలకు ప్రత్యేకస్థలము.

గోస్రిస్ లిమిటెడ్
ఎర్నాకులం (కొచ్చిన్ స్టేట్)
మేనేజింగ్ డైరెక్టరు, శ్రీ కేరళవర్మ, ఎం.ఏ., ఆర్.ఏ., కొచ్చిన్ యువరాజు.
ఇనపస్కూర్లు, తీగమేకులు, ఏనుగు, సింహంమార్కు మెరుగుకాగితములు, యెమెరీపేపరు, గుడ్డ, దేశీయబిరడాలు, వాసన కొబ్బరినూనెలు, టాయిలెట్ పౌడర్లు, సబ్బులు, క్షౌరపుకత్తులు, రుచ్చెనలు దగ్గరకును.
వివరములకు:— వారణాశి పట్టాభిసీతారామయ్య,
ఆంధ్రజిల్లాలన్నిటికీ, వైజాగపాటినియనులకు, బిజినెస్ అర్థనైజరు,
గోస్రిస్ లిమిటెడ్, గాంధినగర్, బెజవాడ.

ఫ్యాక్టరి - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.
ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి
రిజిస్టర్డు

రిజిస్టర్డు
నెం. 61228 రు
నెం. 61228 రు
కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 చేపరిసైజు కమలం 1-కి రు. 1-4-0
కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు చేపరిసైజు
కమలం 1-కి రు. 1-4 కమలం 1-కి రు. 1
రాళ్లుపెట్టిన నగలు అర్థమ్నుబట్టి చేసి ఇవ్వబడును. బయటూరు అర్థర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras